**విలేకరులు కావలెను**

TV6 NATINAL NEWS CHANNEL

కదిలించే వార్త తెలుగు దినపత్రికకు

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ,మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

వివరములకు ఈ క్రింది ఫోన్ నెంబర్ ని సంప్రదించండి:

**99592 92159**



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 166 పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 07 - డిసెంబర్ - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## సమావేశాల్లో ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు




- ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- రాష్ట్ర ఎంపీలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం
- పార్లమెంటులో రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడటం లేదని విమర్శ
- ఎంపీలు మోదీకి రబ్బర్ స్టాంపుల్లా మారారని ఆరోపణ
- ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పాలని డిమాండ్

### సెంటిమెంట్ విషయాల్లో

# సెటిల్‌మెంట్ల

- పరకామణి చోరీ చిన్న దొంగతనమా
- జగన్ వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు ఫైర్
- జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల్లో ఆవేదన
- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు
- బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు



తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి - మిగతా 2 లో

### మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశంసలు
- విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై అభినందనలు
- మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహణను ప్రత్యేకంగా కొనియాడిన పవన్
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న కృషి ప్రశంసనీయమన్న జనసేనాని

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ధృఢ సంకల్పంతో లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు.విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, - మిగతా 2 లో

### టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ

# ఎయిరిండియా నిర్ణయం

- ఇండిగో సంక్షోభంతో ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు
- టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ ఎయిరిండియా నిర్ణయం
- ధరల నియంత్రణకు రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ
- రీఫండ్లు, బ్యాగేజీపై ఇండిగోకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు
- అన్ని విమానయాన సంస్థలకు వర్తించనున్న ధరల నియంత్రణ
- విమాన టికెట్ ధరలకు కళ్లెం వేసిన ఎయిరిండియా



ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తలెత్తిన కార్యాచరణ సంక్షోభం కారణంగా దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలు అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులపై భారం పడకుండా చూసేందుకు ఎయిరిండియా, కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగాయి. విమాన టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నాయి.ఇండిగో సమస్యల వల్ల డిమాండ్-సప్లై మధ్య ఏర్పడిన అంతరాన్ని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు విపరీతంగా పెరగడంతో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయి. డిసెంబర్ 4 నుంచే దేశీయ నాన్-స్టాప్ విమానాల్లో ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై గరిష్ఠ పరిమితిని విధించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. సాధారణంగా రెవిన్యూ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు డిమాండ్‌కు - మిగతా 2 లో

## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- టీటీడీ ఆలయ నిర్మాణానికి బీహార్ ఆమోదం
- 10 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయింపు
- టోకెన్ లీజు రెంటుగా కేవలం ఒక్క రూపాయి
- త్వరలో ఎంవోయూ, నిర్మాణ పనులపై చర్చలు
- కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



## రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదన్న ఆర్థిక మంత్రి

ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్

డాలర్ తో పోలిస్తే రికార్డు స్థాయిలో పడిపోయిన రూపాయి విలువ


సమీప భవిష్యత్తులో రూ.91 మార్క్ తాకనుందని అంచనా

డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది



### 8, 9 తేదీల్లో తెలంగాణ

## రైజింగ్ గ్లోబల్ సదస్సు



**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు... రేవంత్ రెడ్డి విహంగ వీక్షణం**

**ఉత్తమ్, కోమటిరెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే**

**100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ఆర్థిక సదస్సు**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' జరగనుంది. ఈ సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విహంగ వీక్షణం - మిగతా 2 లో

### హైదరాబాద్‌లో

## 'ఆపరేషన్ కవచ్'



హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

ఆపరేషన్ కవచ్ పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడి


రాత్రి 10 గంటల నుంచి నాకాబందీ నిర్వహిస్తున్నామన్న సజ్జనార్

5,000 మంది పోలీసు సిబ్బందితో ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి

# నీరు అందిస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి
- నల్గొండ జిల్లా దేవరకొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- ప్రజాపాలన రెండేళ్ల విజయోత్సవాల్లో పాల్గొన్న సీఎం
- దేవరకొండలో పలు అభివృద్ధి రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు
- రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని రేవంత్
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50 లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశామని తెలిపారు
- కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికి
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం



ప్రజాపాలన రెండేళ్లు పూర్తి సందర్భంగా ఉత్సవాలు చేసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్లొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. అనంతరం - మిగతా 2 లో

# సంపాదకీయం

## రైతు శ్రేయస్సుకు పాటుపడేదెవరు



అనాదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకృతి విలయాలకు నిలయమైంది. సాధారణంగా వర్షాకాలంలో వర్షాలు పడతాయి. కానీ గత రెండు మూడు దశాబ్దాలుగా అక్టోబర్ – నవంబర్ – డిసెంబర్ నెలల్లో తీవ్ర తుఫానులు వస్తున్నాయి. విపరీతంగా వానలు కురిసి, నదులు పొంగి, వరదలు రావడంతో పంటలు పూర్తిగా దెబ్బతినడం మనం చూస్తున్నాం. రైతులను కోలుకోలేని స్థితికి తీసుకొస్తున్న ప్రకృతి వైపరీత్యాలను నిలువరించేందుకు మనమేం చేయాలి?నేడు వ్యవసాయం లాటరీ అయ్యింది. ప్రకృతి వైపరీత్యాలు ఒక ఎత్తయితే, మరోవైపు ప్రభుత్వ విధానాలు ఈ స్థితికి కారణం. మరీ ముఖ్యంగా కోస్తా ప్రాంతంలో తరచూ తుఫాన్ల తాకిడికి పంటలు తీవ్రంగా నాశనమౌతున్నాయి. ఒక్కో సంవత్సరమైతే బాగా పండిన పంటలు కూడా చేతికి అందకుండా నీటిపాలు అవుతున్నాయి. ఒక్కోసారి పాక్షికంగా కొంత పంట చేతికందుతుంది. ఆ పంట భారీవర్షాల మూలాన నాసిరకంగా తయారవుతుంది. ఆ సరుకును వ్యాపారులు కొనరు. పెట్టిన పెట్టుబడి రాక, అప్పులు పెరిగిపోయి రైతు దిగాలుపడతాడు. ఈ స్థితిలో కొంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటారు. కానీ ఇంకొందరు ఆత్మవిశ్వాసంతో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, వ్యవసాయాన్ని విడిచిపెట్టకుండా ఉంటారు. పరిస్థితి ఇలా ఉండబట్టే చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరమౌతున్నారు.వ్యవసాయరంగం లాభసాటి కాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది నగరాలకు వలస పోతున్నారు. నాడు 'రైతేరాజు' అనే పరిస్థితి నుంచి నేడు 'రైతేకూలీ' అని స్థితికి వారు నెట్టబడ్డారు. నిత్యమూ రైతు నామం జపం చేస్తూ రైతు రాజ్యం, రైతు సంక్షేమం అని గగ్గోలు పెడుతున్న పాలకవర్గాలు రైతుకేమాత్రమూ లాభాలు చేకూర్చలేకపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి సాయం, పెట్టుబడి రాయితీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టాయి. ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. వాస్తవంగా ఆలోచిస్తే రైతుకు కావలసింది పెట్టుబడి సాయాలు కాదు. సామ్రాజ్యవాద మార్కెట్‌లో విరివిగా లభిస్తున్న కల్తీ విత్తనాలు, నాసిరకం పురుగు మందుల కట్టడి. కల్తీ సరుకులను అమ్ముతున్న వ్యాపారులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి. పంట సమయానికి ఎరువులను సకాలంలో రైతులకు అందించాలి. రాయితీల పేరిట వ్యవసాయ శాఖ అందిస్తున్న అత్యాధునిక వ్యవసాయ పరికరాలను కేవలం రైతులకే అందివ్వాలి. 'జై జవాన్ – జై కిసాన్' అన్న లాల్‌బహదూర్ శాస్త్రి మాటలకు విలువనిస్తూ, రైతుల శ్రేయస్సుకై పాటుపడాలి. పండిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వాలపై లేదా? మార్కెట్ హెచ్చుతగ్గులను నియంత్రించాల్సిన పనిలేదా? కార్పొరేట్ మార్కెట్‌ను పూర్తిస్థాయిలో నియంత్రిస్తూ, పలు సంస్కరణలను కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలి. స్వామినాథన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలుపరచాలి. పలు పాశ్చాత్య దేశాలు వ్యవసాయ రంగాన్ని ఆదాయం లభ్యమయ్యే విధంగా తీర్చిదిద్దాయి. వారు విస్తార వ్యవసాయం చేయడంలో పలు ఆధునిక సాగు పద్ధతులు అవలంబిస్తున్నారు. భారతీయ శాస్త్రవేత్తలు కూడా ఆ దిశగా ఆలోచించి మరిన్ని ఆధునిక వ్యవసాయ పద్ధతులకు రూపకల్పన చేయాలి. మరిన్ని దిగుబడి వంగడాలను సృష్టించాలి. తద్వారా రైతు కంట కన్నీరుకు అడ్డుకట్ట వేయగలగాలి. అందరికంటే రైతులే తుఫానుల వల్ల ఎక్కువగా నష్టపోతున్నారు. ఒకవైపు ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపడుతూనే మరోవైపు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చాలి.

# సెంటిమెంట్ విషయాల్లో సెటిల్‌మెంటా

**మొదటిపేజీ తరువాయి** – చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.



**నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు."ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం" అని హెచ్చరించారు.

**రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు**

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

# సమావేశాల్లో ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు. షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయ వారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు.విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు."రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే, ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.



# టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ ఎయిరిండియా నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి** – అనుగుణంగా ధరలను పెంచుతాయని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అలా జరగకుండా నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నామని ఎయిర్ ఇండియా ప్రతినిధి వివరించారు.అయితే, థర్డ్–పార్టీ ప్లాట్‌ఫామ్‌లలో కనిపించే వన్–స్టాప్ లేదా టూ–స్టాప్ విమానాలు, అలాగే ఎకానమీతో పాటు ప్రీమియం ఎకానమీ లేదా బిజినెస్ క్లాస్ కలిపి బుక్ చేసే ప్రయాణాలపై పరిమితులు విధించడం సాంకేతికంగా సాధ్యం కాదని ఎయిరిండియా సంస్థ స్పష్టం చేసింది. అయినప్పటికీ, అలాంటి ప్లాట్‌ఫామ్‌లతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొంది. ప్రయాణికులు, వారి లగేజీని వీలైనంత త్వరగా గమ్యస్థానాలకు చేర్చేందుకు అదనపు సామర్థ్యాన్ని జోడించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది.



**రంగంలోకి దిగిన కేంద్రం... ఇండిగోకు కీలక ఆదేశాలు**

మరోవైపు, ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. తన నియంత్రణ అధికారాలను ఉపయోగించి, ప్రభావిత మార్గాల్లో అన్ని విమానయాన సంస్థలు తప్పనిసరిగా సరసమైన ఛార్జీలనే వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు ఈ ధరల పరిమితులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. నిబంధనలను ఉల్లంఘించే వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇండిగో సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రద్దయిన లేదా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు ఇవ్వాల్సిన రిఫండ్లన్నీ ఆదివారం రాత్రి 8 గంటల కల్లా పూర్తి చేయాలని గడువు విధించినట్లు చెప్పారు. అలాగే, ప్రయాణికులకు దూరమైన లగేజీని గుర్తించి, రాబోయే 48 గంటల్లో వారి ఇళ్లకు లేదా వారు కోరుకున్న చిరునామాకు చేర్చాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రియల్ టైమ్ డేటా ద్వారా విమాన ఛార్జీలను శితంగా గమనిస్తున్నామని, ప్రయాణికుల ప్రయోజ నాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం

**మొదటిపేజీ తరువాయి** – బహిరంగ రంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని రేవంత్ అన్నారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ జిల్లా అని, నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ అని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, ఉన్న రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్చుకునేందుకు కూడా పదేళ్లపాటు అవకాశం ఉండలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్‌కార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు. రేషన్‌కార్డులపై దొడ్డుబియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, పేదల ఆకలి తీరినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని విశ్వసించామని పేర్కొన్నారు. కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికని ఎద్దేవా చేశారు.గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదని సీఎం తెలిపారు. ఇంకా ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇస్తున్నారో బీజేపీ నేతలు చెప్పాలని కోరారు. యూపీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఊరిలో ఓట్లు అడుగుదామని తాను సవాలు విసిరానని, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం జరిగిన గ్రామంలో మీరు ఓట్లు అడగాలని కేసీఆర్‌కు చెప్పానని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50 లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశామని తెలిపారు. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించింది ఇందిరమ్మ ప్రభుత్వమని, రుణమాఫీ పేరిట పదేళ్ల పాటు రైతులను కేసీఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని, ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని వివరించారు."గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలవలేదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి మంత్రులు సహా ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు ఫామ్‌హౌజ్‌లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను కూడా కేసీఆర్ కలుస్తున్నారు. కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికి. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పదేళ్లపాటు పట్టించుకోలేదు. నల్గొండ జిల్లా ప్రజల మీద పగబట్టి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పడావు పెట్టారు. ఎస్ఎల్‌బీసీ పనులు మేం ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం.



# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**మొదటిపేజీ తరువాయి** – అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సంస్కరణల ప్రక్రియలో తల్లితండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వాములను చేసేందుకు నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్' ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. ఇటువంటి సమావేశాల్లో తాను పాల్గొనడం ఆనందంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రిగా లోకేశ్ చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.నిన్న ఏపీ వ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్ జరగడం తెలిసిందే. చిలకలూరిపేటలో జరిగిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అందుకు గాను పవన్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో స్పందిస్తూ పవన్ కల్యాణ్ పై విధంగా అభినందనలు తెలిపారు.

# పాట్నాలో శ్రీవారి ఆలయం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

**మొదటిపేజీ తరువాయి** – బీహార్ రాజధాని పాట్నాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించేందుకు బీహార్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల భూమిని కేటాయించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్క రూపాయి టోకెన్ లీజు రెంట్‌పై 99 సంవత్సరాల పాటు ఈ భూమిని టీటీడీకి లీజుకు ఇవ్వనున్నారు.బీహార్ ప్రభుత్వ నిర్ణయం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంపై అభినందనలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ ప్రభుత్వ దూరదృష్టికి, సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కోసం బీహార్ పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించారని బీఆర్ నాయుడు వివరించారు. త్వరలోనే టీటీడీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపడతారని ఆయన స్పష్టం చేశారు.

# రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదన్న ఆర్థిక మంత్రి

**మొదటిపేజీ తరువాయి** – అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠ'నికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు.భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష' స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

# 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

**మొదటిపేజీ తరువాయి** – ద్వారా పరిశీలించారు.ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ అంతర్జాతీయ ఆర్థిక సదస్సును నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహిం చనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు తరలి వస్తారు.గ్లోబల్ సదస్సు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధిం చినదని, తమ విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. గ్లోబల్ సమ్మిట్ వివరాలను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 27 సెషన్లు ఉంటాయని, వివిధ రంగాల నిపుణులు, నిష్ణాతులను ఆహ్వానించినట్లు వెల్లడించారు.ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలో పరిష్కారమ వుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ

# హైదరాబాద్‌లో 'ఆపరేషన్ కవచ్'



**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్ నగరంలో 'ఆపరేషన్ కవచ్' పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కమిషనరేట్ చరిత్రలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు.హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను మరింత పటిష'ం చేసే దిశగా, రాత్రి 10 గంటల నుంచి 'ఆపరేషన్ కవచ్' పేరుతో నగరవ్యాప్తంగా విస్తృతమైన నాకాబందీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ చరిత్రలోనే మొదటిసారి దాదాపు 5,000 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో శాంతిభద్రతలు, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాలతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ బృందాలు సంయుక్తంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రజా భద్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర పౌరులందరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మల్లు భట్టి విక్రమార్క ఇంట్లో చిరంజీవి, నాగార్జున

**ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చిరంజీవి, నాగార్జున భేటీ**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఇద్దరు అగ్ర నటులను ఆహ్వానించిన భట్టి**

**ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్తుకు కీలకమని తెలిపిన ఉప ముఖ్యమంత్రి**



తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అగ్ర నటులు చిరంజీవి, అక్కినేని నాగార్జున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఆయన అధికారిక నివాసం ప్రజా భవన్ లో భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు వారిని ప్రభుత్వం తరపున భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎంను కలిసేందుకు చిరంజీవి, నాగార్జున వెళ్లారు.ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఆయన అన్నారు. "మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని తెలంగాణ వైపు ఆకర్షిస్తాం. ఈ సదస్సులో మొత్తం 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులను, ప్రముఖులను ఆహ్వానించాం" అని వివరించారు.ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరవుతారని భట్టి తెలిపారు. "ముఖ్య అతిథులకు ఎలాంటి రవాణా సమస్య రాకుండా చూసుకుంటాం. అవసరమైతే ప్రత్యేక విమానం కూడా ఏర్పాటు చేస్తాం. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమ నుంచి ప్రముఖులు హాజరుకావడం సమ్మిట్‌కు మరింత శోభను తెస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## మూడవరోజు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల వితరణ.







పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగము ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరము మూడవ రోజు కార్యక్రమం నల్లపురెడ్డి పల్లెలో నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివడిసెంబ తెలిపారు.ఎన్.ఎస్.ఎస్.2. పి.ఒ.ఎన్.శ్రీనివాసుల రెడ్డి సారథ్యంలో 50 మంది విద్యార్థినులు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఈ శిబిరంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో చెత్తను శుభ్రం చేసి, కుప్పలు పోసి, గ్రామ పెద్దల సహాయంతో మరియు సచివాలయ సిబ్బంది సహకారంతో ట్రాక్టర్ల ద్వారా డంప్ యాడ్ కి తరలించారు.తర్వాత మొక్కలు నాటడానికి కావలసిన పాదులను తీశారు.ఈకార్యక్రమంలో ఆ గ్రామ డిష్ వెంకటరెడ్డి మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్మేసిన పొగ మంచు



తొండూరు **కదిలించే వార్త డిసెంబర్ 06 :** తొండూరు మండలంలో దట్టమైన పొగ మంచు ఆవరించింది. వేకువ జామున భారీగా పొగ మంచు కురవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మండల కేంద్రంలో పలు గ్రామాలలో కనుచూపుమేరలో పొగ మంచు నెలకొంది. ముందు వెళ్తున్న వాహనాలు కనింపకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు,దీంతో వాహనదారులు లైట్లు వేసుకొని ముందుకు సాగారు.. ఇళ్ల మధ్యలో సైతం మంచు కమ్మేసింది. ఈ సంవత్సరం చలికాలంలో పొగ మంచు కురవడం ఇదే మొదటి రోజు. శనివారం ఉదయం నుంచే గ్రామాల్లో పొగ మంచు కప్పి ఉండడంతో ఇంట్లో నుండి బయటికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నిత్యం ఉదయం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లేవారు,పాడి పశువుల నుండి పాలు పితికే వారి పరిస్థితి మాత్రం చెప్పనక్కరలేదు. పక్కిల్లు కూడా కూడా కనిపించని పరిస్థితి పొగమంచు గ్రామాలను కమ్మేసింద్ని

## శబరికి తరలివెళ్లిన అయ్యప్ప భక్తులు



తొండూరు **కదిలించే వార్త డిసెంబర్ 06 :** మండల దీక్ష పూర్తి చేసుకుని పలువురు ఇనగలూరు గ్రామంలో ఉన్న అయ్యప్ప స్వామి భక్తులు శనివారరం స్థానిక అంకాలమ్మ దేవాలయంలో ఇరుముడులు కట్టి దేవాలయంలో గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామికి ముడుపులు చెల్లించేందుకు పలువురు భక్తులు స్వాములకు కానుకు ఇచ్చార్ను అయ్యప్ప భక్తులు శరణు ఘోష చెప్పుకుంటూ అనంతరం ప్రత్యేక వాహనాలలో శబరికి తరలివెళ్లారు. ఈ సందరరేగా గ్రామంలోని ప్రజలు అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలియజేశార్ను అయ్యప్ప స్వామి దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించాలని ప్రజలు కోరుకున్నార్ను

## గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,**

**మంత్రి లోకేష్ సూర్తీతో ముందడుగు**

**పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీ బీటెక్ రవి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం, నంద్యాలపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 'గ్రామ పంచాయతీ భవనానికి' ఈరోజు బీటెక్ రవి ఘనంగా శంకుస్థాపన చేశారు.?ఈ సందరరేగా బిటెక్ రవి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, గ్రామాలకు నిధులు-విధులు కల్పించాలన్న ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ బలమైన సంకల్పం, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ పాలన సజావుగా సాగడానికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పంచాయతీ భవనాలు ఎంతో కీలకమని, అందుకే మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన పంచాయతీ వ్యవస్థకు, నేడు కూటమి పాలనలో జీవం పోస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్, నాయకులతో భేటీ అయిన అబ్జర్వర్ నాదెళ్ల దస్తగిరి



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** కడప జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు అయినా నాదెండ్ల దస్తగిరిని రాష్ట్ర టిడిపి అధిష్టానం బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు, బద్వేల్ మండలాలకు బూత్ లెవెల్ అబ్జర్వర్ గా రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకుని నియమించడం జరిగినది. ఇందులో భాగంగా అబ్జర్వర్ నాదెండ్ల దస్తగిరి బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితిష్ రెడ్డి, విజయమ్మ తో బద్వేల్ మండల అధ్యక్షులు రవికుమార్ రెడ్డి అట్లూరు మండల అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి తో భేటీ కావడం జరిగినది. ఈ సందరరేగా నాదెండ్ల దస్తగిరి అట్లూరు బద్వేల్ మండలాలలోని బూతులలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం కోసం అక్కడి నాయకులతో చర్చించి సూక్ష్మస్థాయిలో పార్టీని పరిశీలించి పార్టీ బలోపేతానికి తగు నిర?యాలు తీసుకోవడం జరిగింది . అబ్జర్వర్ నాదెళ్ల దస్తగిరి భేటీ అయి ఈ రెండు మండలాల్లో కొన్ని బూతులలో తెలుగుదేశం పార్టీని మరింత వేగవంతంగా మరింత బలోపేతం చేసే విధంగా వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ప్రముఖుల అభిప్రాయాలను తెలుసుకొని వీటిని పార్టీ దృష్టికి కూడా తీసుకెళ్తామని కూడా హామీ ఇవ్వడం జరిగింది. వారితో చర్చించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు మనకు మెజార్టీ వచ్చే విధంగా మనం ప్రతి ఇంటింటికి వెళ్లి మన ప్రభుత్వం చేస్తున్న పథకాల గురించి కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణల గురించి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించి వారిని టిడిపి వైపు ఆకర్షించే విధంగా నియోజకవర్గ ఇన్చార్జి తో పాటు మండల పార్టీ అధ్యక్షులు బూతు కన్వీనర్స్ తో కలసికట్టుగా పనిచేస్తే మనం అనుకున్నది తప్పకుండా సాధిస్తామని అబ్జర్వర్ నాదెల దస్తగిరి ఈ సందరరేగా చెప్పడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించి పార్టీ కంచుకోటగా చంద్రబాబు కి గిఫ్టుగా ఇద్దామని అబ్జర్వర్ నాదెళ్ల దస్తగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, ఐ టి టిడిపి కడప నగర అధ్యక్షులు వర కుమార్, బద్వేలు నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## జగన్నాథ్ సినిమాను ఆదరించండి. హీరో భరత్



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** రిలీజ్ కాబోయే జగన్నాథ్ మూవీని ప్రతి ఒక్కరు చూసి ఆదరించాలని హీరో మరియు నిర్మాత అయిన రాయలసీమ భరత్ ప్రజలను కోరారు. శనివారం ఈ సందరరేగా ఆయన మూవీ ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా కడపలోని వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ భరత్ అనే నేను రాయచోటి వాషినని జగన్నాథ్ మూవీ నాకు మొదటి సినిమా అని ప్రజలందరూ దీన్ని చూసి ఆదరించాలని ఇది మంచి యాక్షన్, కమర్షియల్ సినిమాని ప్రతి ఒక్కరికి నచ్చుతుందని ఆయన తెలిపారు. తాను చేయబోయే రెండో సినిమాకు 1000 నుంచి 1500 మందికి కొత్త ఆర్టిస్టులకు అవకాశం కల్పిస్తానని ఆయన తెలిపారు ఈ సినిమాలో నిత్య ప్రీతి సారా అనే ముగ్గురు హీరోయిన్లు ఉంటారని ప్రజలందరికీ బాగా నచ్చుతుందని రాష్ట్రంలో 200 థియేటర్లో రిలీజ్ కాబోతుందని ప్రతి ఒక్కరు చూసి ఆనందించాలని నాకు సపోర్ట్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, వినయ్ రాజేంద్ర, స్టూడెంట్స్ పాల్గొన్నార

### ప్రయాణికుల నరకం... ఊహకందని నష్టం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం

## దేశ వి 'మానం' తీసిన మోడీ



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ వి'మానం' ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసివేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు రోజుల నుండి ఇండిగో విమాన సంస్థ ద్వారా నడవాల్సిన సుమారు 15 వందల విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారన్నారు. దీంతో దేశ విదేశాల్లో ఉన్న ఇండిగో విమానాల ప్రయాణికులు నరకయాతన పడుతున్నారన్నారు. పర్యవసానంగా ప్రజలు ఊహకందని విధంగా నష్టపోయారన్నారు. కనీసం విమాన సర్వీసులు కూడా నడపలేని చేతకాని ప్రధానిగా నరేంద్ర మోడీ మిగిలిపోతున్నాడని ఆరోపించారు. దొంగ ఓట్లతో దొంగ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం తద్వారా జరిగే నష్టాలను ప్రజలు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారన్నారు. దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో దేశవాసులతోపాటు విదేశీయుల కూడా ఈ నరకం అనుభవిస్తున్నారన్నారు. దీనికి పూర్తి బాధ్యత వహించాల్సిన తెలుగుదేశం పార్టీ ఎంపీ, కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ పత్తా లేకుండా పోయారన్నారు. లక్షల మంది ప్రయాణికులు తమ ఉద్యోగ అవకాశాలు, వ్యాపార ఒప్పందాలు, పెళ్లిళ్లు, వేడుకలు, తదితర కార్యక్రమాలు ఉపాధి వాణిజ్య అవకాశాలను పూర్తిగా కోల్పోయారన్నారు. నిండు గర్భిణులు కూడా విమానాశ్రయాల్లో వేదనకు గురవుతున్నారు. కానీ ఇండిగో సంస్థ లేదా కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోగా సరైన సమాధానాలు కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. పర్యవసానంగా దేశంలో ఉన్న ఎయిర్పోర్టులలో ప్రయాణికులు ఆందోళనలు చేపట్టారన్నారు. ఈ వీడియోలు ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలోవైరల్ కావడంతో దేశం పరువు పూర్తిగా మంటగలిపిన ప్రధాని నరేంద్ర మోడీ దోషిగా ప్రజలు ఆగ్రహ వేషాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. కేవలం ఒకే సంస్థకు పూర్తిగా విమాన సర్వీసుల గుత్తాధిపత్యాన్ని కేటాయించడం వల్ల ఈ దారుణాలు సంభవిస్తున్నాయన్నారు. ఓట్ల దొంగతనం దొంగ ప్రభుత్వాలను పై నిర్లక్ష్యం వహించిన ప్రజలు కూడా ఈ పరిణామాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రష్యాధ్యక్షుడు పుతిన్ పర్యటిస్తున్నప్పటికీ, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నా కూడా మత విద్వేష పాలకుడు, నరేంద్ర మోడీ ప్రభుత్వం విమాన ప్రయాణికుల గురించి పట్టించుకోవడం దారుణమన్నారు. బిజెపి ప్రభుత్వానికి అస్తమయ సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ సిపి మహానుభావుడు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

ఏపీ రాష్ట్ర మాల మహానాడు జాకట విజయ్ శేఖర్ వర్గం



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ శిల్పి, మహానుభావుడు, సమానతా స్వరూపుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా, ఆయన మహత్తర సేవలను స్మరించుకుంటూ కడప జిల్లాలోని మాల మహానాడు నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.రాష్ట్ర అధ్యక్షులు జాకట విజయ్ శేఖర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప జిల్లా అధ్యక్షులు చెంచుల దేవిడ్ సత్య రాజ్, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ శ్రీ జాకట దినేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు గౌరవప్రదంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత పోరాటం, ఆయన చేసిన మహత్తర సేవలు, మరియు మన దేశానికి అందించిన రాజ్యాంగం గురించి విపులంగా వివరించారు.అనాదిగా అణగారిన వర్గాల కోసం సమానత్వం, స్వాభిమానానికి అంబేద్కర్ చేసిన పోరాటం గురించి నాయకులు ప్రస్తావించారు. చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, అత్యున్నత విద్యను సాధించి, ప్రపంచ స్థాయి నేతగా ఎదిగిన ఆయన గొప్పతనాన్ని గుర్తు చేశారు.సమాజంలో ఉన్న అసమానతలు, అంటరానితనం, వివక్షలను నిర్మూలించడం కోసం అంబేద్కర్ చేసిన ఆత్మనిబద్ధ పోరాటం దేశ చరిత్రలో స్వరా?క్షరాలతో నిలిచిపోయిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కలిగిన సమాజం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. అదేవిదంగా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేఛ్ఛ, న్యాయం అందించేందుకు ఉద్దేశించిన భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దడంలో అంబేద్కర్ పాత్ర అపారమని నాయకులు తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం రూపుదిద్దిన రాజ్యాంగ హక్కులు ఆయన మహత్తర దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలోనే మేమందరం ముందుకు సాగాలి. సమానత్వం, విద్య, స్వాభిమానమే మాకు మార్గదర్శకాలు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఏపీ రాష్ట్ర మాల మహానాడు నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర మాల మహానాడు కడప తాలూకా యూత్ వైస్. ప్రెసిడెంట్ అక్కిదాసరి శ్యామ్, జిల్లా, మండల నాయకులు, యువజన విభాగ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తత్వం "విద్య పొందండి, సంఘటితం అవ్వండి, పోరాడండి" అనే సందేశాన్ని స్మరించుకుంటూ కార్యక్రమం ముగిసిందన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు...



అట్లూరు **కదిలించే వార్త డిసెంబర్ 06 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలును అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం గ్రామం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన విగ్రహ కమిటీ కన్వీనర్ కృష? మూర్తి ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలకి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందరరేగా విగ్రహ కమిటీ కన్వీనర్ కృష? మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు చేయాలని, కార్మికుల సంక్షేమం కోసం, మహిళల హక్కుల కోసం, భావితరాల కోసం, వెనక పడ్డ తరగతుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి వినలేనివేని కొనియాడారు. త్వరలో ఎస్ వెంకటాపురం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ గురువు, రాముడు, పెంచలయ్య, నరసింహులు, గాలి ఓబులయ్య, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత

డా. బి ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

రాష్ట్ర అధ్యక్షులు బాలఓబయ్య



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత రూపశిల్పి, ప్రజాస్వామ్య వాది, సామాజిక ఉద్యమకారుడు, కుల వివక్షత నిర్మూలనకు అహర్నిశలు పాటుపడిన ధీరుడు డా బి ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా కడప నగరం కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎపి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, మహిళా అధ్యక్షురాలు బేరి విజయ లు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ సమాన హక్కుల కోసం నిరంతర పోరాడిన యోధుడు, అంటరానితనం నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మానవ హక్కుల సృష్టికర్త స్త్రీహక్కుల ప్రదాత విశ్వజ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు జి ప్రేమ్ కుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి సాగర్ కడప అగర అధ్యక్షులు కన్న మరికొందరు పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు సిబ్యాల విజయభాస్కర్ పై దాడి హేయమైన చర్య

**హత్యాయత్నం కేసు నమోదు చేయాలి**

**తక్షణం నిందితులను అరెస్టు చేయాలి**

**తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు**



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** రాయచోటి మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పై జరిగిన దాడి హేయమైన చర్య అని, నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, కడప నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కళ్యా సుధాకర్, పల్లా నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు,వైఫల్యాలపై మాట్లాడితే భౌతికంగా దాడులకు తెగబడతారా!అని ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం హక్కును కూడా టిడిపి నాయకులు అవహేళన చేయడం ఏంటని నిలదీశారు. విజయ భాస్కర్ పై జరిగిన దాడి యావత్ బీసీలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. సమాజంలో ఎస్సీ ,ఎస్టీ, బీసీలపై మాత్రమే దాడులు ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. అన్నమయ్య జిల్లాను విఛిన్నం చేసే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం మదనపల్లి ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసిందని విజయ భాస్కర్ మూడవ తేదీన మీడియా సమావేశంలో వెల్లడించడాన్ని జీరి?ంచుకోలేక తెలుగుదేశం నాయకులు ఆయన ఇంటికెళ్లి రాడ్లు, కర్రలు, బీరు సీసాలతో చంపే ప్రయత్నం చేశారన్నారు. ఒక పార్టీ ప్రతినిధిగా ఆయన విమర్శ చేశారే గాని, వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పల్లా బాల చౌడన్న, సుంకర రామచంద్రుడు, ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, పల్లా మురళీ కృష?య్య,వెలిగండ్ల సుబ్బరాయుడు, బొలిశెట్టి వెంకటస్వామి, బండారు శ్రీనివాసులు, టేకూరు పుష్పాంగద, దోండ్ల వెంకటరమణ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ దార్శనికుడు డా. బి.ఆర్. అంబేద్కర్



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** 69వ వర్ధంతి సందరరేగా సోనీ నర్సింగ్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి అంబేద్కర్ నేషనల్ విజన్ ట్రస్ట్ చైర్మన్ లోకేష్, కళాశాల కరస్పాండెంట్ శివ,రమణ, ఇరగయ్య, అడ్వకేట్ శ్రీనివాసులు ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.భారత రాజ్యాంగ రూపశిల్పి, దళిత-బహుజనోద్ధరణ దీక్షామూర్తి డా. భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ అని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ కొనియాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వాతంత్ర్యానంతర భారత రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేఛ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం అనే నాలుగు స్తంభాలపై ఆధునిక భారతావనులను స్థాపించారన్నారు.అస్పృశ్యత, జాతి వివక్షతలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడి, లక్షలాది మానవులకు మానవత్వాన్ని, గౌరవాన్ని అందించిన మహానేత అంబేద్కర్, దేశ ప్రజలందరూ బాబాసాహెబ్ ఆశయాలైన సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బంధుత్వం, రాజ్యాంగబద్ధ హక్కుల సంరక్షణ కోసం కట్టుబడి ఉండాలన్నారు 1956 డిసెంబర్ 6వ తేదీన ఢిల్లీలో మరణించారాని 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు ఆయన ఆశయ సాధన కోసం, ఆయన చూపిన బాటలో నేటి యువతరం ముందుకు సాగాలని డి.యం.ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి బి ఆర్ అంబేద్కర్..

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందరరేగా నివాళులు

పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు




కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** ప్రపంచ మేధావి భారత్‌రత్న, రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందరరేగా పి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆర్ ఎస్ పి పార్టీ కార్యాలయంలో ఆయనకు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందని పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, విద్య హక్కు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం బలపరచడం కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి భారత చరిత్రలో అపారమైనదని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గం విద్యే శక్తి సమానహక్కులకు పోరాటం మహిళాసాధికారత రాజ్యాంగ పరిరక్షణ ఇవి నేటికీ యువతకు ప్రేరణగా ఉన్నాయని తెలిపారు. పి ఎస్ యు విద్యార్థి సంఘంగా మేము ఆయన ఆలోచనలను విద్యార్థుల్లో వ్యాప్తి చేస్తూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలతో విద్యార్థి సమాజం ముందుకు సాగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈకార్యమంలో ఆర్ ఎస్ పి నాయకులు పి వి నరసింహారావు పి ఎస్ యు జిల్లా కార్యదర్శి గోపి, హరి పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

పౌర హక్కుల సంఘం నాయకులు పిలుపు




తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 06 :** జనవరి నెల 10 11 తేదీలలో తిరుపతిలో జరుగునున్న పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర పౌర హక్కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంఘ నాయకులు క్రాంతి కుమార్ ఆహ్వాన సంఘ కమిటీ చైర్మన్ సీనియర్ పాత్రికేయుడు రాఘవ శర్మ, సీనియర్ పాత్రికేయుడు ఎం నాగరాజు లు మాట్లాడారు. పౌరహక్కుల సంఘం 1972లో స్థాపించబడినదని అప్పటినుంచి నిర్విరామంగా పౌరుహక్కుల ఉల్లంఘన చేసే ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూ ఉందని అన్నారు. ప్రజల పౌర ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ధనవంతులకు పెట్టుబడి దారి సంస్థలకు కార్పొరేట్ సంస్థలకు ధనం మరింత కూడ పెడుతోందని విమర్శించారు. మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పెట్టుబడిలను ఆకర్షించే పేరుతో వేలాదికోట్ల రూపాయలని రాయితీలుగా ప్రకటిస్తూ పర్యావరణ విధ్వంశాన్ని పట్టించుకోకుండా విలువైన ప్రభుత్వ భూముల్ని కారు చౌక కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందని అన్నారు. అలాగే మూడు పంటలు పండించుకుంటున్న ప్రజల పత్రిక పొలాలు ని సైతం భూసేకరణ పేరుతో లాక్కుంటున్నారని వారు విమర్శించారు. కార్పొరేట్ల అభివృద్ధి వల్ల సామాన్య ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్న వాస్తవాన్ని మరుగుపరిచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తామే తీసుకెళ్తున్నామని తమ మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని వారు తెలిపారు. రాష్ట్రంలో పరిపాలన రెవెన్యూ పోలీసుల అధీనంలోనే జరుగుతోందని అన్నారు ఇదేమిటని ప్రశ్నించే వారిపై వాళ్ళ నోళ్లను నొక్కేస్తోందని అన్నారు ప్రజా సమస్యలపై గొంతు ఎత్తే వారి వెనకన పౌరుహకుల సంఘం ఉంటుందని ఆయన సందరరేగా తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో ప్రసాదు వాసు తదితరులు పాల్గొన్నారు

కదిలించే వార్త తెలుగు దినపత్రిక
ఆదివారం- 07 - డిసెంబర్ - 2025

## భారత రాజ్యాంగ కృషివలుడు మన అంబేద్కర్.

### కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం పులివెందుల కాంగ్రెస్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల కాంగ్రెస్ కార్యాలయం నందు పులివెందుల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయ రాయపాటి రాజా చంద్ర బాబుల అద్వర్యం లో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం దళిత బహుజనులకే కాకుండా, భారతీయ ప్రజలుగా మనందరి వాడని చెప్పవచ్చు అన్నారు. అంతేకాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం నుండి అనేక విమర్శలకు ఎదుర్కొంటు, భిన్నంగా వాటిని చేయిస్తూ, అప్పటి భారతీయ నేతలతో పాటు ఇది ఎదిగిన ప్రముఖ నాయకుడని అంబేద్కర్ గురించి వరి?ంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ సేవలు దేశానికి మార్గదర్శకం



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ సమీపము వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వరప్రసాద్ ,పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మరియు వైసీపీ శ్రేణులు కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ అంబేద్కర్‌దేనని గుర్తుచేశారు. ఆ మహనీయుడి పుణ్యఫలంగా నేటి దళిత వర్గాల ప్రజలు చట్టసభల్లో అడుగుపెట్టగలుగుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో దళితులు రాణించడం అతను అందించిన హక్కులే సాధ్యంచేశాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుని బాధ్యతగా అభివరి?ంచారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, నరసారెడ్డి, కనక, చంద్రమౌళి ,రాము, బండల మురళి ,వెంగళ రాయుడు, బ్యాటరీ ప్రసాద్, నాగరాజు, కోళ్ల భాస్కర్ ఇతర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెకిలి చేష్టలు మానుకో కరుణాకర్ రెడ్డి

### టి ఎన్ టి యు సి నాయకుల హెచ్చరిక



తిరుపతి ప్రతినిధి**కదిలించే వార్త డిసెంబర్ 06 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ మంత్రి, తిరుపతి జిల్లా ఇంచార్జ్ మంత్రి అయినటువంటి అనగాని సత్య ప్రసాద్ పైన వ్యగ్యాంగా మాట్లాడడం కరుణాకర్ రెడ్డి నీకు తగదని టి ఎన్ టి యు సి నాయకులు శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లొ జరిగిన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆముదాల తులసీరామ్ మాట్లాడుతూ ముందుగా పరకామణి కేసులో మీ పైన ఆరోపణలు ఉన్నాయని ఆరోపణలకు సహకరించి, మీ నిజాయితీని నిరూపించుకోవాలని కోరారు. ఐఏఎస్,ఐ పి ఎస్, మీ నాయకుడు ఏక వచనముతో సంబోధిస్తున్నాడని, మీ తెలుగు జాతుర్యాన్ని మీ నాయకునికి చెప్పి పద్ధతి మార్చుకునేలా తెలుగు భాషను నేర్పించాలని సూచించారు. మీరు పెట్టిన నిరాధార కేసులన్నీ సాక్షాలు లేక తప్పు చేయలేదని తెలిసి కోర్టులు కొట్టివేయడసం జరిగిందని అన్నారు. పరకామణిలో రవికుమార్ ను రక్షించవలసిన అవసరం మీకు ఏంటి? అని ప్రశ్నించారు. రవికుమార్ నుండి మీకు ఎంత ముట్టిందని అన్నారు. వెంకటేశ్వర స్వామి తో ఆడుకుంటే, తరవాత ఆయన ఆడే ఆటను నువ్వు తట్టుకోలేవని, దర్యాప్తుకు పూర్తిగా సహకరించి దగ్గర ఉన్నటువంటి సమాచారాన్ని అధికారులకు చెప్పితే మీ నిజాయితీ ప్రజలకు తెలుస్తుందన్నారు సార్ నమస్తే సార్ తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా దేవుని దగ్గర శిక్షించక మానదని, శిక్ష అనుభవించి తీరాల్సిందే అన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీపతి నాయుడు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హేమంత్ యాదవ్, తిరుమల ప్రెసిడెంట్ ప్రసాద్, రమేష్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం చేస్తున్న బీసీ నాయకులు జగన్నాథం



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 06 :** స్థానిక రాముల వారి గుడి వెనకాల వీధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి వారి భజన మందిరం వద్ద శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం మరియు తన మిత్రుడు జైపాల్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ ఓం నమో వెంకటేశాయ శ్రీవారి పాదాల చెంత ఉన్న శ్రీవారి భక్తులు శ్రీవారిని గోవింద నామాలతో స్మరిస్తూ అన్న ప్రసాదాలను అందచేశారు. అలాగే ప్రతి శనివారము మున్సిపల్ పార్క్ పక్కన భగవంతుని స్వరూపాలైన బిచ్చగాళ్లకు ఉదయాన టిఫిన్ పండ్లు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తన మిత్రబృందం ఆలయ పెద్దలు స్థానికులు భక్తులు పాల్గొన్నారు .

## జిల్లా సదస్సును జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** ఈనెల 21న జిల్లా సదస్సు జరుగును కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎంపి జాతీయ కార్యదర్శి సిపి జాన్సన్ హాజరవుతారని. సీఎం పి రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య తెలిపారు శనివారం మీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని విభజన హామీల్లో భాగంగా కడప ఉక్కు పరిశ్రమని ఏర్పాటు చేయాలని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని మెడికల్ కాలేజీల్లో పి పి పి విధానాన్ని రద్దు చేయాలని ఎన్నికల్లో ఆమెలో భాగంగా మహిళలకు 1500 ఇస్తామని హామీని గాలికి వదిలేశారు రెండు సంవత్సరాల కావస్తున్న నిరుద్యోగ భృతి గాని నూతనంగా వృద్ధాప్య వితంతువు పెన్షన్లు ఒక్కటి కూడా నెరవేర్చక పోగా ఉన్నటువంటి వాటిని కూటమి ప్రభుత్వం తొలగించడానికి ఏ అవకాశం దొరుకుతుందో కొంత నక్క లాగా ఎదురుచూస్తుందన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారం చాలా అని వారి సందర్భంగా డిమాండ్ చేశారు జిల్లా సదస్సులో చర్చించి రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చలపతి, ఆసిఫ్, సుజాత, తులసిమ్మ, సుబ్బమ్మ, రామకృష? తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి కడప కలెక్టర్ కార్యాలయమునందు గల విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల సాధికారత, పేద, బడుగు వర్గాల శ్రేయస్సు కోసం ఆయన జీవితాంతం కృషిచేశారు. స్వేఛ్ఛ, సమానత్వం కోసం పరితపించారు. నవభారత నిర్మాణానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దామన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ వెర్ హౌస్ డైరెక్టర్ మురికినాటి శ్రీధర్, పాలకొండ దేవస్థాన చైర్మన్ బురెడ్డి రెడ్డయ్య యాదవ్ ,నగర అధ్యక్షులు పఠాన్ మన్సూర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి ముక్కర సుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనం శిలాస్, నగర కార్యదర్శి కోనేటి వెంకటేష్ 19వ డివిజన్ ఇంచార్జ్ ధార రంజిత్, జనసేన నాయకులు తుంగ రమణయ్య, జి వి రమణ, 7వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొంటు ముక్కల చిన్నబాబు,

47 వ డివిజన్ ఇంచార్జ్,రెడ్డిహుస్సేన్

183 బూత్ ఇంచార్జ్ బోనం అబ్రహాము, గంగరాజు,

సత్తి వేలు, ఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసులు, నంద్యాల వేణుగోపాల్, గజ్జెల సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, చైర్మన్ ఇనుగాల





హనుమకొండ **కదిలించే వార్త డిసెంబర్ 06 :** హన్మకొండ డిసిసి భవన్ లో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కూడ ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు ల ర్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం అంబేద్కర్ కూడలిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నిర్వహించిన 69వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి, సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేఛ్ఛ, సహోదరభావాల ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు ప్రతి తరానికి దిశానిర్దేశం చేస్తాయి. ఆయన చూపిన మార్గం మన దేశ అభివృద్ధికి మూల స్తంభం. అంబేద్కర్ సూర్తితో సామాజిక న్యాయం, విద్య, ఉద్యోగ అవకాశం, సమాన హక్కులు అందరికీ చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. యువత అంబేద్కర్ ఆలోచనలను తెలుసుకుని, ఆయన చూపించిన విద్యా సాధన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య బలపాటుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయ మైనవి. భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి అధికారం, హక్కులు కలిగేలా చేసిన మహానుభావుడు. అంబేద్కర్ చూపించిన మార్గం మా ప్రభుత్వం అనుసరిస్తోందని పేద, బలహీన వర్గాల అభివృద్ధే మా లక్ష్యం. ప్రతి ఇంటికి విద్య, ఆరోగ్యం, ఉపాధి అందేలా కృషి చేస్తాం. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి. భారత రాజ్యాంగ శిల్పిగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు అపారమని కొనియాడారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, బౌద్ధిక స్వేఛ్ఛ, సహజ న్యాయం మార్గాన్ని అనుసరించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో విద్య, అవగాహన హక్కుల గురించి ప్రజలకు అంబేద్కర్ అందించిన ప్రేరణ నేటికీ మార్గదర్శకమని చెప్పారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని, అంబేద్కర్ కలలుగన్న సమాన సమాజ నిర్మాణం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అధ్యయనం చేసి, సమాజంలో సంస్కరణలకు ముందుండాలని పిలుపు నిచ్చారు. అంబేద్కర్ చూపిన మార్గం ఎప్పటికీ వెలుగునిచ్చే దీపశికరమని, ఆయన వర్ధంతి రోజున ఆయనకు నివాళులు అర్పించడం గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర?, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదు

### భాజపా జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి



ఆత్మకూరు/ **కదిలించే వార్త డిసెంబర్ 06 :** ఆత్మకూరు మండలంలో భాజపా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భాజపా పేరుతో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. భాజపా సీనియర్ నేతలుగా పరిచయం చేసుకుంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వంగాల సమ్మిరెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ పలకల మంజులలు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి పనిచేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ముగ్గురికి భాజపాతో ఇకపై ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వీరిపై అధికారిక సస్పెన్షన్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.పంచాయతీ ఎన్నికల్లో భాజపాకు ఎక్కడా భారాసతో పొత్తు లేదని, ఈ విషయంలో ఎవరికైనా సందేహాలు కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల నుంచి వార్డుల వరకు భాజపా బలంగా పోటీ చేస్తుందని, కాంగ్రెస్ మరియు భారాసకు బలపరిచిన అభ్యర్థులను డించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సంతోష్ రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పగడాల కళిప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆత్మకూరు మండల పంచాయతీ ఎన్నికల ఇన్చార్జి సిరంగి సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పైడి, రవి, కౌన్సిల్ సభ్యులు వేణు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలు

**విభిన్నప్రతిభావంతుల సూర్తీ - విశ్వప్రగతికి కీర్తిలి సీనియర్ అడ్వకేట్ సింగం కరుణాకర్ రెడ్డి.**





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాల సందర్భంగా విభిన్నప్రతిభావంతుల సూర్తీ - విశ్వప్రగతికి కీర్తిలిసీనియర్ అడ్వకేట్ సింగం కరుణాకర్ రెడ్డి నిత్యవసరాల పంపిణీ చేశారు.అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏపీ దివ్యాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన, విశిష్ట అతిధి, ప్రముఖ సంఘసేవకులు నక్కలపల్లి కొండారెడ్డి తదితరులు దివ్యాంగుల సూర్తిప్రదాత హెలెన్ కెల్లర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం లాయర్ కరుణాకర్ రెడ్డి తన తండ్రి స్వర్గీయ ఎస్ వి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా దివ్యాంగులు లాయర్ కరుణాకర్ రెడ్డిని ద ృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన అభ్యుదయ కవి, సంఘ సేవకులు నక్కలపల్లి కొండారెడ్డి మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం సమాజంలోని అన్ని వర్గాలు కృషి చేయాలని, మానసిక వికలాంగులలో తరచూ వచ్చే ఫిట్స్, మూర్ఛ వ్యాధి నయం చేసేందుకు మానసిక వైద్య నిపుణులచే ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారికి స్వస్థత చేకూర్చేందుకు తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.లి ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, నక్కలపల్లి కొండారెడ్డి, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి...



కనేకల్ న్యూస్ (**కదిలించే వార్త డిసెంబర్ 06 :** కనేకల్ మండల పరిధిలోని హనకనహాల గ్రామంలో కురుబ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన కనకదాసు జయంతి మహోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా, గ్రామంలోని ప్రతి కురుబ కుటుంబాన్ని సందర్శించి చందాలు సేకరించి, మొత్తం 116 కుటుంబాల సహకారంతో ఈ మహోత్సవాన్ని భారీగా నిర్వహించడానికి కురుబ సంఘం సభ్యులు సిద్ధమవుతున్నారు.ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సమాచారం మేరకు, మహోత్సవానికి అనంతపురం జిల్లా కురుబ సంఘం ప్రముఖులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించారని తెలిపారు. కుల సంఘం ఏకతను, సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడంలో అందరూ చురుకుగా పాల్గొనాలని కోరారు.అలాగే, ఈ మహోత్సవం పార్టీలకు అతీతంగా కేవలం కురుబ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్నందున, మండలంలోని అన్ని కురుబ సంఘ సభ్యులు, పెద్దలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పెద్దలు కోరారు.

## కిరీటి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



ఆత్మకూరు/ **కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు%--%బలహీన వర్గాల అధికారి, మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఆత్మకూరులో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బరుపట్ల కిరీటి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ "బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనలు దేశానికి దిశానిర్దేశం చేశాయి. ఆయన చూపిన సమానత్వ మార్గం నేటికీ ప్రతి భారతీయుడికి ప్రేరణ" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మాజీ సర్పంచ్, ఉత్తమ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు,కాంగ్రెస్ నాయకులు జలందర్ రెడ్డి, సంగే మహేందర్ ఆత్మకూరు కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్ మండల ప్రధాన కార్యదర్శి వెల్ద వెంకటేశ్వర్లుఆత్మకూరు గ్రామ అధ్యక్షులు బయ్యా కుమారస్వామి చిమ్మని దేవరాజు, అలవాలా రవి, కాదబోయిన రవి, గుండెబోయిన శ్యాం, సంగే రాజు, మంతుర్తి రవి, జన్ను కోటి, నాగేల్లి స్వామి,ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్- సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

### పులివెందుల అర్బన్ సీఐ సీతారాం రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ సైబర్ నేరాలు మరియు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని పులివెందుల అర్బన్ సీఐ సీతారాం రెడ్డి పేర్కొన్నారు. ఏపీ కార్ల క్యాంపస్ లో ఉన్న హార్టికల్చర్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలన్నారు. పలు సెక్షన్ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అపోహలను నమ్మవద్దన్నారు. ఎవరైనా కాల్ చేసి మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తామంటే, పోలీసులను సంప్రదించాలని, బ్యాంకు ఖాతా ఏటీఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తలపరాదని, మెసేజ్లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దన్నారు, సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని, ఇతర విషయాలపై కాకుండా, చదువుపై శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. కానిస్టేబుల్ నర్మద శక్తి యాప్, చట్ట విరుద్ధమైన కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొంటే ఎదురయ్యే ఇబ్బందుల గురించి ఉదాహరణలతో పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ నాగరాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ జీవన, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ రమేష్ నాయుడు, సూపరిండెంట్ రామచంద్రారెడ్డి, ఏఎస్ఐ వర్మ, కానిస్టేబుల్ శీను,కాంటాక్ట్ లెక్చరర్స్, ఆప్కాస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి కృషితోనే నిధులు వచ్చాయి

### మొదటి రోడ్డు శివాలయ పునర్నిర్మాణానికి నిధులు రావడంపై ఆలయ కమిటీ హర్షం

### త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు చేపడుతామన్న చైర్మన్ నరేంద్ర చౌదరి

### ఆలయానికి లక్ష్మీరెడ్డి, శ్రీనివాస్ చౌదరి రూ.6 లక్షల విరాళం ప్రకటన

### మరికొంత మంది దాతలు ముందుకు రావాలని పిలుపు




అనంతపురం,**కదిలించే వార్త డిసెంబర్ 06 :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషితోనే మొదటి రోడ్డు శివాలయ పునర్నిర్మానానికి నిధులు వచ్చాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరితో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు శనివారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఆలయానికి 3.60 కోట్ల రూపాయలు కేటాయిస్తూ దేవాదాయ శాఖ నిర?యం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఇక్కడ ఆలయ పూర? నిర్మాణం చేయాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉందన్నారు. భక్తులు కూడా ఇక్కడ ఆలయం నిర్మాణం జరగాలని చాలా రోజులుగా కోరుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నూతన ఆలయ కమిటీ సభ్యుల దృష్టికి ఈ పునర్నిర్మాణ ప్రతిపాదన తీసుకెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ద ృష్టికి తీసుకెళ్లారు. భక్తులు ప్రజల కోరికలు ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో సాకారం అవుతోందన్నారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర ఉన్నత స్థాయి అధికారుల వద్దకు తిరిగి, ఎంతో కృషి చేసి నిధులు వచ్చేలా చేశారన్నారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడతామని అయితే ఇందుకు కొందరు దాతల సహకారం కూడా అవసరం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ కార్పొరేటర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి..తన వ్యాపార భాగస్వామి శ్రీనివాస్ చౌదరితో కలసి ఆరు లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఆడిటర్ ఆదిశేషయ్య లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొదటి రోడ్డు శివాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆలయం పునర్నిర్మాణం జరుగుతుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులతోపాటు మరో 90 లక్షల రూపాయల వరకు కావలసి ఉంటుందని... ఇందుకు తన వంతుగా 6 లక్షల రూపాయలు అందజేసినట్లు లక్ష్మిరెడ్డి తెలిపారు. మరి కొంతమంది భక్తులు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తర్వాత ఆలయం అదుతేంగా నిర్మాణం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ శాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు దొండ్లగు రాజు, వెంకట రత్నమ్మ, దేవరకొండ రత్నమ్మ, విష?వర్ధన్, వనితా భాయ్, రాధా, నాగ ఆదిశేషయ్య, అనిత, శ్రీదేవి, చరణ్ తేజ్, పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన నగర కమీషనర్ బాలస్వామి






అనంతపురం, నగరపాలక సంస్థ, **కదిలించే వార్త డిసెంబర్ 06 :** శనివారం నగర కమీషనర్ బాలస్వామి రోజువారి పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా కోర్టు రోడ్డులో జరుగుతున్నటువంటి రోడ్ల పరిశుభ్రత, చెత్త సేకరణ పనులను పరిశీలించడం జరిగినది, అనంతరం అక్కడ విధి నిర్వహణలో ఉన్నటువంటి పారిశుద్ధ్య కార్మికులకు మరియు కొత్తగా బాధ్యతలు చేపట్టిన 2 వ సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి తమ పరిధిలోని అన్ని వీధులలో డోర్ టు డోర్ చెత్త సేకరణ, చెత్త కుప్పలు తొలగింపు మరియు కాలువ పూడిక పనులు ప్రతిరోజు నిర్వహించాలని ఆదేశించారు. తదుపరి నగరంలోని ప్రధాన రహదారులలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనుల గురించి ఎంహెచ్ఓ ఇంచార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పావని గారిని మరియు శానిటేషన్ ఇన్స్పెక్టర్ లతో వైర్లెస్ సెట్ల ద్వారా తెలుసుకోవడం జరిగినది. తదుపరి కమలానగర్, శ్రీకంఠం సర్కిల్, పాతూరు మార్కెట్ రోడ్డులలో జరుగుతున్నటువంటి, కంపాక్టర్ ద్వారా చెత్త సేకరణ పనులను పరిశీలించడం జరిగినది. అనంతరం గుత్తి రోడ్ అన్నా క్యాంటీన్ ను సందర్శించి అల్పాహారం నాణ్యత మరియు పరిసరాల పరిశుభ్రత లను పరిశీలించడం జరిగినది అదేవిధంగా అల్పాహారం చేయడానికి వచ్చిన ప్రజల నుండి అల్పాహార రుచి, నాణ్యత వగైరా వివరాలను అడిగి తెలుసుకోవడమైనది. అక్కడ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నటువంటి, కొత్తగా బాధ్యతలు చేపట్టిన 4 వ సర్కిల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ కు పారిశుద్ధ్య సేవలు మెరుగుపరచడానికి పారిశుద్ధ కార్మికులు మరియు శానిటేషన్ సెక్రటరీలతో కలిసి క ృషి చేయాలని ఆదేశించారు అనంతరం అంబేద్కర్ ఫ్లైఓవర్, మారుతీ నగర్ సర్వీస్ రోడ్ లో కాలువ పూడికలు తీస్తున్నటువంటి పనులను పరిశీలించడం జరిగినది, అక్కడ విధి నిర్వహణలో ఉన్నటువంటి 52వ శానిటేషన్ సెక్రటరీ,మేస్త్రి మరియు పారిశుద్ధ్య కార్మికులకు ఇదేవిధంగా క్రమం తప్పకుండా తమ పరిధిలోని అన్ని కాలువలలో కూడా పూడికలను తీసివేయాలని ఆదేశించారు.

## ఘనంగా అంబెడ్కర్ వర్ధంతి వేడుకలు...



ఆత్మకూరు /**కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబెడ్కర్ 69 వ వర్ధంతి వేడుకలు మండలంలోని నీరుకుల్లా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంబెడ్కర్ విగ్రహానికి నీరుకుల్లా మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్ మాజీ ఎంపీటీసీ హర్షం వరుణ్ గాంధీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాల మహానాడు జిల్లా నాయకులు పసుల లక్ష్మీనారాయణ రెవెన్యూ ఉద్యోగులు మేడ ప్రవీణ్, వంగేటి సత్యనారాయణ పూలే విగ్రహాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి, ఆత్మకూరు మండల జర్నలిస్టు వంగేటి ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు ఆర్షం అశోక్ పలువురు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆంజనేయునికి విశేష పూజలు

### ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



సింహాద్రిపురం **కదిలించే వార్త డిసెంబర్ 06 :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామ ృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అధికారులు కృషి చేయాలి

### కడప జడ్పీ సమావేశంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు క ృషి చేయాలని పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతా రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివ ృద్ధి పనులతో పాటు, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో చేపట్టాల్సిన ముఖ్యమైన పనుల గురించి ఆమె ప్రస్తావించారు.

## భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించి మంత్రి సవితమ్మ




పెనుగొండ **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పెనుకొండ పట్టణం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు దర్గా పేటకు చెందిన మన్నాన్ ఖాన్ యొక్క చిన్నాన్న దౌలా అనారోగ్యంతో బాధపడుతు చనిపోయారు. భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రొద్దం మండలం పెద్దిపల్లి గ్రామానికి చెందిన పెద్దిపల్లి రాము వాళ్ళ నాన్న అనారోగ్యంతో బాధపడుతు చనిపోయారు .నేడు గ్రామానికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులని పరామర్శించిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లోబీఆర్ఎస్ వైపే ప్రజలు చూపు

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



పరకాల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గ చూపుతున్నారని, అత్యధిక స్థానాలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలవడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ యువ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి సీఎం కేసీఆర్ పాలనలో పల్లె ప్రగతితో గ్రామాలను అభివ ృద్ధి చేసిన బీఆర్ఎస్ వైపే గ్రామీణ ప్రజలు మొగ్గ చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో కడుదూరి శ్యామ్, రాయపురి మహేష్, వక్కల సందీప్,బేరోజు పవన్,మెరుగు సతీష్, ఎండి సోను, కడుదూరి మహేష్ లతో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధొనికెల శ్రీనివాస్, కడుదూరి కరుణాకర్, ఎండి గౌస్, కడుదూరి సతీష్, కడుదూరి రఘు, ఎండి అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా మారిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా

అర్బన్ టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు పార్టీ

కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం

సీఎం చంద్రబాబు పాలనలో అన్ని

వర్గాలకు న్యాయం




అనంతపురం,**కదిలించే వార్త డిసెంబర్ 06 :** యావత్ భారతదేశానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక దిక్సూచి అని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తపించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలో అందరికీ సమాన హక్కులు దక్కేలా చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించి.. వారి ఉన్నతికి దోహదపడ్డారన్నారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్ని రంగాల్లో వారికి సముచిత స్థానం కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, చల్లా లక్ష్మీప్రసాద్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివ ృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిఎన్టీయుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ లు కాయగూరల శ్రీధర్, పొట్లూరి కేశవ నాయుడు, క ృష?ంరఘు, కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున, నారాయణస్వామి యాదవ్, మణికంఠ బాబు, దాడి రమేష్, అంబేద్కర్ నగర్ శివ, ఎన్బికె నారాయణస్వామి, సుంకన్న, రజాక్, జాఫర్, బళ్లారి గోపాల్, సురేష్, సుభాష్ చంద్రబోస్, వడ్డే గోపాల్, బోయ రాము, రామలింగం, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యం .

మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష

మెగా చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సవిత




పెనుకొండ, **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పెనుకొండ : మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు సవితమ్మ తెలిపారు. పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో మంత్రి సవితమ్మ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వయం సహాయక సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్ లని పరిశీలించారు. అనంతరం మహిళల సశక్తీకరణ, ఆర్థిక స్వావలంబన, మరియు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై విస్త ృత చర్చ జరిగింది.గ్రామీణ మహిళల అభివ ృద్ధిలో స్వయంసహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మహిళల సామాజిక–ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని సమీక్షిస్తూ, వాటిని మరింత వేగవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు జారీ చేశారు., మహిళల జీవనోపాధిని మెరుగుపరచడంలో మరియు వారి ఆదాయ వనరులను విస్తరించడంలో ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తుందని మంత్రి సవితమ్మ స్పష్టంచేశారు. స్వయంసహాయక సంఘాల కార్యకలాపాల బలోపేతానికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు తమ సమస్యలు, అవసరాలు, ప్రస్తుత పథకాలపై అభిప్రాయాలను మంత్రి కి తెలియజేశారు. మహిళల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తుందని, తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతు ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి అందిస్తున్నామని, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. తల్లికి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి .15 వేలు చొప్పున అమలు చేశామని ,మహిళకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తున్నామని , అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ. 20 వేలు అందిస్తున్నామని తెలిపారు..గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రంలో పరిపాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతూ ఒకవైపు అభివ ృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం మొత్తం వివిధ పథకాల క్రింద లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.శ్రీనిధి రుణం కింద 1974 సభ్యులకు మొత్తం రూ. 18 కోట్లు 6 లక్షల చెక్కులు పంపిణీ చేశారు.సామాజిక పెట్టుబడి ఉన్నతి బ్యాంక్ లింకేజ్ ద్వారా 1413 మందికి రూ. 138.46 కోట్లు విడుదల అయ్యాయి.సీడ్ క్యాపిటల్ పథకం క్రింద 141 మందికి రూ. 55.10 లక్షలు చెల్లించబడింది.రైతు ఉత్పత్తిదారులకు రూ. 1 కోటి 3 లక్షల 94 వేల రూపాయల సహాయం అందించబడగా,ఓ ఎస్ ఎస్ సి ఎఫ్ పథకం క్రింద 49 లబ్ధిదారులకు రూ. 24.50 లక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ నరసయ్య, సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు మరియు జిల్లా మండల స్థాయి అధికారులు, మహిళా నాయకులు, స్వయంసహాయక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఎన్నికలు మన గ్రామల అభివృద్ధి కి సంబందించిన ఎన్నికలు గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

-ఎమ్మెల్యే నాగరాజు.

మన గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉంది.

గ్రామ అభివ ృద్ధి, సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలి.

గ్రామం అభివ ృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలవాలి.

ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామ అభివ ృద్ధి ఆగిపోతుంది.

అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు.

డబ్బులు, మద్యానికి ఆశపడవద్దు. గ్రామాన్ని ఆగం చేసుకోవద్దు.

గ్రామం అభివ ృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి.

గ్రామ అభివ ృద్ధి, సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకొని, గ్రామ అభివ ృద్ధి కోసం పని చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని

కోరిన ఎమ్మెల్యే నాగరాజు.



వరంగల్ **కదిలించే వార్త డిసెంబర్ 06 :** వర్ధన్నపేట మండల పరిధిలోని చెన్నారం, కాశగూడెం, ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమూద్ ఆయుబ్ వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ గ్రామం అభివ ృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివ ృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేడని, గ్రామంలో ఏ రకమైన అభివ ృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివ ృద్ధిని ద ృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివ ృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివ ృద్ధికి సంబంధించిన ఎన్నికలని మన గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ ృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేష కృషి

### శాసనమండలి సభ్యుడు రామ్ రెడ్డి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** సమ సమాజ నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేష క ృషి చేశారని తెలుగుదేశం పార్టీ శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులర్పిస్తూ భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన క ృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన భావాలకు మరణం లేదని అలాంటి మహనీయుడి వర్ధంతి వేడుకలను ఊరువాడ ఘనంగా నిర్వహించుకుని వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉంది.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు క ృషి చేయాలి.



పరకాల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన పరకాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశాన్ని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంతో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు క ృషి చేయాలని అన్నారు. పరకాల మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జాబితాను తెలిపారు. పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని, గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించా లన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు.

## అంబేద్కర్ సేవలు దేశానికి మార్గదర్శకం



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ సమీపము వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వరప్రసాద్ ,పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లి కిషోర్ మరియు వైసీపీ శ్రేణులు కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ఘనత డాక్టర్ అంబేద్కర్‌దేనని గుర్తుచేశారు. ఆ మహనీయుడి పుణ్యఫలంగా నేటి దళిత వర్గాల ప్రజలు చట్టసభల్లో అడుగుపెట్టగలుగుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో దళితులు రాణించడం అతను అందించిన హక్కులే సాధ్యంచేశాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడం ప్రతి పౌరుని బాధ్యతగా అభివరి?ంచారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, నరసారెడ్డి, కనక, చంద్రమౌళి ,రాము, బండల మురళి ,వెంగళ రాయుడు, బ్యాటరీ ప్రసాద్, నాగరాజు, కోళ్ల భాస్కర్ ఇతర వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కొండ సుబ్బయ్య



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కడప నగరంలోని కలెక్టరేట్ ఆవరణలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అర్పించిన కడప నగర టిడిపి ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు శనివారం ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి దిశా దశ మార్గాలు చూపిస్తూ రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆసియా సాధనకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని ఆయన నిర్మించిన రాజ్యాంగంలో అన్ని జాతుల వారితోపాటు మహిళకు జంతువులకు కూడా వారి హక్కులను భంగం కలిగించకుండా రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ కొంతమంది అగ్రకుల రాజకీయ నాయకులు అంబేద్కర్ ని ఒక వర్గానికి అంట కట్టడం చాలా బాధగా ఉందని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ ని ఏదైనా కించపరిచే విధంగా మాట్లాడిన వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అంబేద్కర్ వ్యతిరేకులకు హెచ్చరించడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, కడప జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మేకల దేవ, కడప నగర ఐటీడీపీ అధ్యక్షులు డాక్టర్ వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో ప్రేమాను రాగాలు కలిగి ఉండాలి

జిల్లెల్ల వరప్రసాద్ ఆనందమేది



తిరుపతి ప్రతినిధి **కదిలించే వార్త డిసెంబర్ 06 :** క్రిస్మస్ వారోత్సవాలు ముగింపు సందరరేగామేరీ మాట్లాడుతూ కుటుంబంలో అందరూ కలిసిమెలిసి ఆనందముతో ఉంటేనే జీవితము వయసుతో సంబంధం లేకుండా జీవితకాలం పెరుగుతుందన్నారు. ముగింపులో భాగంగా సుందర్ నగర్, విశాఖపట్నం సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చి నందు క్రిస్మస్ సంబరాల్లో భాగంగా 94 సంవత్సరాలు పూర్తిచేసుకుని 95వ సంవత్సరంలో అడుగుపెట్టిన జిల్లెల్ల వరప్రసాద్ ఆనందమేరి పుట్టినరోజు వేడుకల్ని అందరి సమక్షంలో ఘనంగా జరుపుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి బిషప్స్ డయాసిస్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ , అమెరికా దేశం నుండి డాక్టర్ ఆనంద్ ప్రసాద్, డైజీ లాజరస్, డనీ లాజరస్, జాస్మిన్ మేసారపు,అతిథులుగా విచ్చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ప్రవీణ్ మాట్లాడుతూ ఆమె దేవుని భక్తి మెండుగా కలిగినటువంటి వారిని అలాగే చాలా మందిని చేరదీసి, వారికి జీవితంలో స్థిరపడేందుకు సహాయపడ్డారని, ముఖ్యంగా ప్రవీణ్ కి వారి కుటుంబానికి ఎంతో చేదోడు వాదోడుగా ఉండి కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు. ఈ సందరరేగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆమె నిర్వహించిన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో చిత్త శుద్ధితో నిర్వహించడమే కాకుండా కుటుంబంలో పలువురిని క్రమశిక్షణలో పెట్టారని. ఈ కాలంలో కూడా కంటికి రెప్పల కాపాడుకునే కూతుర్లు,కొడుకు కలిగి ఉండడం ఎంతో అరుదని వారి వల్లనే 95 సంవత్సరాలు బ్రతుకుతున్నానని, నేను తప్పకుండా100 పుట్టినరోజు లు జరుపుకుంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీతి పూడి స్టీవెన్సన్, డాక్టర్ జగన్నాధ రావు, నీతి పూడి జాకబ్ చిత్తరంజన్,అనిల్,మనోహర్, తరాల ఉదయ సాగర్, కొడమంచిలి మధు ప్రకాష్, బండి శంకర్, టీవీఎస్ థామస్, ఝాన్సీ రాణి జూలీ, తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ లో పేదలకు అన్నదాన కార్యక్రమం

మంగిర శ్రీనివాసులు



కడపకదిలించే వార్త డిసెంబర్ 06 : అన్నమయ్య జిల్లా టి. సుందుపల్లి మండలం,పెద్దినికాల్వ గ్రామం కురువపల్లి లో ఉన్న మంగిర తిమ్మయ్య, మతి చిన్నక్కల మా తాత, అవ్వ లకి గుర్తుగా శనివారం కడప రిమ్స్ హాస్పిటల్ నందు 200 మందికి పైన అన్న దాన కార్యక్రమం మంగిర శ్రీనివాసులు చేశారు . ఈ కార్యక్రమంకు శ్రీ వెంకట లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ కూన ఈశ్వర్ రెడ్డి , మెడికల్ రాజ, మన హిందూ బంధువులు -శ్రీరాముని సేవకులం బృంద సభ్యులు బెస్తల ఓబుళయ్య నాయుడు,ఓబులేసు, నాగార్జున,సతీష్, శ్రీరాములు, మల్లికార్జున, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు..



## ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే హొటల లైసెన్సులను రద్దు






పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పులివెందుల పట్టణ పరిధిలో హొటల్ యజమానులు ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే హొటల్ యొక్క లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని జరిమానాలు విధించడం జరుగుతుందని పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. వాటిలో భాగంగా శనివారం మున్సిపల్ కమిషనర్ డి. రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక ముద్దనూరు రోడ్డు నందు గల ,హొటళ్లు, నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే సదరు అంగడి మరియు హొటల్ యొక్క లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుము విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది హొటల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో రక్తహీనతను అధిగమించవచ్చు



తిరుపతి ప్రతినిధికదిలించే వార్త డిసెంబర్ 06 : మహిళలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తో రక్తహీనతను అధిగమించ వచ్చునని అంగనవాడి పర్యవేక్షకులు కె.మనీలా అన్నారు. రామచంద్రాపురం మండలంలోని సి రామాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం "మిషన్ శక్తి సంకల్ప" కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలలో పోషకాహార లోపం, క్యాన్సర్ నివారణ, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థం వంటి విషయాల పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కిశోర బాలికలలో హిమగ్లోబిన్ తగ్గడం,పౌష్టికాహార లోపం,విటమిన్ 12 లోపించడం వలన రుతుక్రమంలో ఎక్కువ రక్తస్రావం అవుతుందని చెప్పారు.వీటిని అధిగమించటానికి పోలిక్ ఆమ్లా టాబ్లెట్లు, కోడిగుడ్లు,తాజా ఆకుకూరలు,పనస పండు, పాలు,పప్పులు ఆహారంలో తగిన మోతాదులో తీసుకోవాలన్నారు.మానసిక ఒత్తిడిలు,చర్మ సమస్యలు మానసిక సమస్యలు వంటి సాధారణ ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు చేపట్టవలసిన పరిస్థితులను వివరించారు. పిల్లలచే అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ రాణ, ఉపాధ్యాయులు బాల సరస్వతి, వరాలు అంగన్వాడీ కార్యకర్త- వెంకటమునెమ్మహెల్పర్ , రుక్మిణీ దేవి బాల బాలికలు, తల్లులు గరపేతులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## శబరిమలై యాత్ర సుఖమయం కావాలి

అయ్యప్ప దర్శనానికి బయలుదేరిన ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి





పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల అయ్యప్ప దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందరరేగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మాల ధరించడం ఒక పుణ్య కార్యమని, మండల కాలం మాల ధరించి కఠోర దీక్ష పాటించడం వలన ప్రతి మనిషిలోనూ మార్పు భక్తి భావం పెంపొందడం జరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి ప్రతి ఇంట సుఖసంతోషాలు సౌభాగ్యాలు చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అయ్యప్పస్వామి దర్శించుకునేందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలువురు శ్రేయోభిలాషులు అభిమానులు టిడిపి నాయకులు టిడిపి నేతలు పాల్గొని అయ్యప్ప దీక్షా యాత్ర సుఖమయం కావాలని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్వపల్లిలో సర్పంచ్ ఏకగ్రీవం



ఆత్మకూర్ **కదిలించే వార్త డిసెంబర్ 06 :** హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ఎంపికైంది. అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అంబాల ప్రభాకర్ ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించారు. గ్రామంలో పోటీ చేయడానికి ముందుకు వచ్చిన అభ్యర్థులు స్వఛరేదంగా తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో బరిలో ఒక్కరే అభ్యర్థి మిగిలారు. దీనితో ఎటువంటి ఎన్నికల అవసరం లేకుండానే అర్వపల్లి సర్పంచ్ పదవి ఏకగ్రీవంగా ముగిసింది. గ్రామంలో శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా నిర?యం తీసుకోవడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కొత్తగా ఏకగ్రీవం అయిన సర్పంచ్ ప్రభాకర్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ హౌసింగ్ కాలనీలో గ్రౌండ్ ఫ్లోర్ లో విభిన్న ప్రతిభావంతులకు కేటాయిస్తాం

విభిన్న ప్రతిభావంతులై చదువుకుంటున్న విద్యార్థులకు స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల వద్దనే పెన్షన్ అందిస్తాం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్





తిరుపతి **కదిలించే వార్త డిసెంబర్ 06 :** తిరుపతి డిసెంబర్ 6 విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎం.ఎల్.ఏ ఆరని శ్రీనివాసులు, సత్యవేడు ఎం.ఎల్.ఏ కోనేటి ఆదిమూలం, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్ సి ముని కృష?, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారి, సంఘ నాయకులు లతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. వారి సంక్షేమ కోసం అన్ని రకాల తోడ్పాటు ఇవ్వాలని ఆదేశించడం జరిగిందన్నారు అందులో భాగంగా ఇంద్రధనస్సు అను ఏడు ప్రాథమిక కార్యక్రమాల క్రింద ప్రభుత్వం ఒక కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మంచి శుభ సూచికంగా చూడాలని తెలిపారు ఏ దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనంత సామాజిక బద్రతా పెన్షన్ మన రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. దివ్యాంగులకు రూ. 6 వేలు ప్రతి నెల వారి ఇంటి వద్దకే వెళ్లి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. మరి కొంత మందికి సుమారు 15 వేలు పెన్షన్ అందివ్వడం జరుగుతుందని తెలిపారు. చాలా మంది పిల్లలు చదువుకుంటున్నారని వారు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక మంచి ఉద్దేశంతో స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీల దగ్గరే పెన్షన్ లు అందించే కార్యక్రమం తీసుకురావడం జరిగిందన్నారు. పభుత్వం టిడ్కో గృహాలు మున్సిపాలిటీలలో ఎన్నో చోట్ల నిర్మిస్తుందని, ప్రభుత్వ హౌసింగ్ కాలనీలో గ్రౌండ్ ఫ్లోర్ లో దివ్యాంగులకు కేటాయించడం చాల మంచి పరిణామం ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. చాల మంది వికలాంగులకు కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, తిరుపతి పట్టణ, పరిసర ప్రాంతాల ఉన్న వికలాంగులకు ఒకే హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అన్ని రకాల సహాయ సహకారాలు, సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున కృసి చేస్తుందని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు సత్యవేడు ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపించి, గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు గ్రామాల్లో ట్రై సైకిల్స్ కావాలని కోరడం జరిగిందని, అధికారులు వచ్చి నడవలేనీ వారిని గుర్తించి వారి ఊరి వద్దకే ట్రై సైకిల్స్ అందివ్వడం జరిగిందని తెలిపారు తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సాధారణ మిత్రులకు దీటుగా విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో ముందుండాలని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందనీ తెలిపారు. విభిన్న ప్రతిభా వంతుల కై ప్రత్యేక క్రికెట్ మ్యాచ్ ను ఏర్పాటు చేస్తానని తెలిపారు డిప్యూటీ మేయర్ ఆర్ సి ముని కృష? మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభా వంతులకై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని తెలిపారు హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం నందు అఫ్ లైన్ లో స్వామి వారిని ఉదయం, సాయంత్రం దర్శించుకునేందుకు ప్రత్యేక అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ. స్థానిక సంస్థలలో కార్పొరేషన్ లో ప్రతిభావంతులకు ప్రత్యేక స్థానం కల్పించబడుతుంది అనంతరం పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ %--% 2025 పోటీలలో తిరుపతి జిల్లాకు చెందిన క్రీడాకారులు అదుతే ప్రదర్శనతో పలు పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారన్నారు. 1

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు

వ్యాపార సముదాయాల్లో విస్తృత తనిఖీలు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది



పులివెందుల **కదిలించే వార్త డిసెంబర్ 06 :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సచివాలయ సానిటరీ సిబ్బంది పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు స్థానిక ముద్దనూరు రోడ్డు నందు గల ,హొటళ్లు, నుండి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే సదరు అంగడి మరియు హొటల్ యొక్క లైసెన్సులను రద్దు చేసి అపరాధ రుసుము విధిస్తామని అనేకసార్లు ప్రభుత్వం నిబంధనలను అతిక్రమిస్తే వారి లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీసీగా నూతన బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కుమార్ కు ఘన సన్మానం



కడప **కదిలించే వార్త డిసెంబర్ 06 :** కడప జిల్లా ఏపీసీగా నూతన బాధ్యతలు స్వీకరించినటువంటి ఎపిసి ఎస్ హేమంత్ కుమార్ ని ఏపీ సిఆర్ఎంటి యునైటెడ్ ఫోరం కడప జిల్లా అధ్యక్షులు పి మధు, శంకర్, బి కోడూరు మండల సిఆర్ఎంటి శ్రీనివాసులు, ఏపీసీంటి యునైటెడ్ ఫోరం సభ్యులు కృష? ,నాగమణి ,సువర?, మంగమ్మ తదితరులు శాలువతో సత్కరించడం జరిగినది. తదనంతరం ఏపీ సిఆర్ఎంటి యునైటెడ్ ఫోరం తలపెట్టిన ఆత్మగౌరవ దీక్ష కు సంబంధించినటువంటి వినతిపత్రాన్ని అందించి ఆత్మ గౌరవ దీక్ష గురించి ఏపీసీ కి మధు వివరంగా తెలియజేయడం జరిగినది.

## బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



అనంతపురం **కదిలించే వార్త డిసెంబర్ 06 :** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ భవనం నందు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొని, అంబేద్కర్ గారి చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందరరేగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజా సేవకులుగా పనిచేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రాజ్యాంగబద్ధంగా పనిచేయడమే కాకుండా, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించేలా, బాధ్యతాయుతంగా వారు విధులు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.వెంకట సుబ్బయ్య కార్యాలయ పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


## ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పర్యటన కార్యక్రమ వివరాలు




డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయంలో అనంతపురము జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ పాల్గొని, అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులు అర్పించారు, అనంతరం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందరరేగా చైర్ పర్సన్ మాట్లడుతూ భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి రోజున వారిని స్మరించుకోవడం భారత పౌరులుగా మన బాధ్యత అని, వారి అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మంగమ్మ నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పోరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి -ఘనమైన నివాళులు :: రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (అర్ ఇ ఎఫ్ )

అనంతపురం జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 06 :** ఈ సందరరేగా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది రాజ్యాంగం యొక్క ముఖ్య లక్ష్యం ఈ దేశంలోని పేదరికాన్ని నిర్మూలించడం. ఆ మహనీయుని యొక్క ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగిస్తామన్నారు భారత రాజ్యాంగం వర్ధిల్లాలి సామాజిక న్యాయం వర్ధిల్లాలి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం అనే నినాదాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ జాతీయ అధ్యక్షులు ఏ నాగభూషణం ఆర్ ఈ ఎఫ్ కో కన్వీనర్లు ఈ శ్రీనివాసులు ఎం ఓబులేసు బి రాజశేఖర్ ఎం లక్ష్మీనారాయణ ఈ నారాయణస్వామి బి నారాయణప్పఆర్ మల్లికార్జున వరప్రసాద్ ఆర్యఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాఘవేంద్రరావు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్ మహేష్ నాయక్ శివశంకర్ మారుతి భార్గవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా 247 ఎప్పుడైనా నన్ను కలవచ్చు

మీ కష్టం వలనే పార్టీ అధికారంలో ఉంది.. మీకు ఇబ్బంది రానివ్వం

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా

క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, కార్యకర్తల సమావేశం

17మందికి రూ.11లక్షల చెక్కులు పంపిణీ



రాప్తాడు నియోజకవర్గం,**కదిలించే వార్త డిసెంబర్ 06 :** నియోజకవర్గంలో కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా.. ఎప్పుడైనా నన్ను కలవచ్చని కార్యకర్తలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె రాప్తాడు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రచారం వంటి వాటి మీద చర్చించారు. నాయకులు, కార్యకర్తలకు స్థానికంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి చర్చించారు. కొందరు నాయకులు పలు అంశాలను ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు, గతంలో జరిగిన పరిణామాలు వంటివి ఆమెకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సునీత స్పందిస్తూ కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు పార్టీ అధికారంలో ఉందని.. మీరే లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ఏ ఒక్కర్ని విస్మరించబోమన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా.. ప్రభుత్వ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. పక్కన ఎవరితోనో మీ బాధలు చెప్పుకుంటే తీరవని.. సమస్య నా వరకు వస్తే దానికి పరిష్కారం చూపించవచ్చన్నారు. మీకు ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు...

### 17మందికి రూ.11లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు, 11లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కష్ట సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఈసందరరేగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇలాంటి వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించినట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ ఖర్చుకు రాజీ పడదని.. వీలైనంత సాయం చేసి ఆదుకునే ప్రయత్నం చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## అనంతపురంలో అంబేద్కర్ 69వ వర్ధంతి ం రాజ్యాంగ పరిరక్షణకై పిలుపునిచ్చిన సాకే నరేష్




అనంతపురం **కదిలించే వార్త డిసెంబర్ 06 :** అనంతపురం నగరంలో బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందరరేగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిసిరిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు, న్యాయవాది సాకే నరేష్ , రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, గౌరవ అధ్యక్షులు బలికొండ రామకృష?, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ...అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఇన్నేళ్లు అయినా సరిగ్గా అమలు కాకుండా బడుగు బలహీన వర్గాలు అగ్రవరా?ల ఆధిపత్యంలో అణచివేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలు ఓటు హక్కును ఆయుధంగా చేసుకుని రాజ్యాంగ హక్కులను సంపాదించుకోవాల్సిన అవసరాన్ని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, భాషా, శ్రీనివాసులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు, అమ్మాయిలకు రక్షణ కవచం - 'శక్తి' యాప్

అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాష



అనంతపురం **కదిలించే వార్త డిసెంబర్ 06 :** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు...అనంతపురం మెడికల్ కాలేజీలో నర్సింగ్ విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన మహిళలకు, అమ్మాయిల భద్రతలో 'శక్తి' యాప్ రక్షణ కవచం లాంటిదని అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూ% గారి ఆదేశాల మేరకు అనంతపురం మెడికల్ కాలేజీలో నర్సింగ్ విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన చేశారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %ఖూ% గారి ఆదేశాల మేరకు పాఠశాలలు మరియు కళాశాలల్లో, వర్కింగ్ విమెన్స్ హాస్టళ్లలో, మహిళలు ఉద్యోగాలు చేసే కంపెనీలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలో వివరించారు.

'శక్తి' యాప్ ఎలా ఉపయోగించాలి?

ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు 'శక్తి' యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు.

ఈ సందరరేగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , గంజాయి అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను డీఎస్పీ గుర్తు చేశారు:

డయల్ 100/112 (అత్యవసర సహాయం)

చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)

గృహ హింస 181

మహిళ వేధింపులు 1091

సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930

సైబర్ మిత్ర



ప్రతి మహిళ తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు. ఈ కార్యక్రమంలో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, ఆర్ ఎం ఓ మేడం హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా టాలీవుడ్ హిట్ మిషన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా మన శంకరవరప్రసాద్ గారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి నుంచి వస్తున్న సినిమా కావడంతో పాటూ చిరంజీవితో అనిల్ చేస్తున్న మొదటి మూవీ కావడంతో ఈ మూవీపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్న చిరూ, అనిల్ ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా అనిల్ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే చిరంజీవి సరసన ఏకంగా లేడీ సూపర్ స్టార్ నయనతారను హీరోయిన్ గా ఎంపిక చేసిన అనిల్, ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ తో క్యామియో రోల్ చేయిస్తున్నారు. చిరూ, వెంకీ కలిసి మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకోనున్నారని తెలిసనప్పటి నుంచి ఈ మూవీపై ఆడియన్స్ కు ఎగ్జైట్‌మెంట్ బాగా పెరిగింది. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు శంషాబాద్ లో జరుగుతున్న షూటింగ్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న మన శంకరవరప్రసాద్ గారు 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తి కాగా, రీసెంట్ గానే తాజా షెడ్యూల్ లో విక్టరీ వెంకటేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శంషాబాద్ లోని రాజ్ ప్యాలెస్ లో జరుగుతుండగా, శనివారం రోజు చిరంజీవి, వెంకటేష్ తో కాంబినేషన్ సీన్ ను షూట్ చేశారని, మన శంకరవరప్రసాద్ గారులో ఈ ఎపిసోడ్ మెయిన్ హైలైట్ గా నిలవనుందని యూనిట్ సభ్యులు చెప్తున్నారు. టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్.. మీసాల పిల్ల సాంగ్ కు అద్భుతమైన రెస్పాన్స్ ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి రీసెంట్ గా మీసాల పిల్ల అనే ఫస్ట్ లిరికల్ రిలీజవగా, ఆ సాంగ్ కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మీసాల పిల్ల సాంగ్ ఆల్రెడీ 50 మిలియన్ల వ్యూస్ ను దాటి దేశవ్యాప్తంగా రికార్డు సృష్టించింది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సాంగ్ లో చిరంజీవి తన సిగ్నేచర్ మూమెంట్స్ తో పాటూ మంచి ఎక్స్‌ప్రెషన్స్, ఎనర్జిటిక్ డ్యాన్సులతో ఆడియన్స్ ను అలరించారు.



# ఆ ఫాలోయింగ్ వెనుక కారణమేంటి?

అయితే ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడానికి చాలానే టైమ్ పడుతుంది.

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వాడకం బాగా ఎక్కువైపోయింది. చిన్న పిల్లల నుంచి ముసలి వారి వరకు వయసుతో సంబంధం లేకుండా సోషల్ మీడియాను వాడుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో సోషల్ మీడియా మాధ్యమాన్ని వాడుతూ టెక్నికల్ గా అప్డేట్ అవుతున్నారు. కాలంతో పాటూ మనం కూడా మారాలని అందరూ ప్రయత్నిస్తుండగా, సెలబ్రిటీలు కూడా సోషల్ మీడియా ద్వారానే తమకు సంబంధించిన అప్డేట్స్ ను అందిస్తూ అభిమానులకు టచ్ లో ఉంటున్నారు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా దాన్ని వెంటనే సంచలనం చేస్తూ నెట్టింట వైరల్ చేస్తుంటారు నెటిజన్లు. ఇప్పుడు అలాంటి ఓ విషయాన్నే నెటిజన్లు పసిగట్టారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రీసెంట్ గా ఒకరినొకరు ఇన్‌స్టా లో ఫాలో అవడం మొదలుపెట్టారనే విషయాన్ని నెటిజన్లు గుర్తించగా, ఈ న్యూస్ ఫ్యాన్స్ లో సెన్సేషన్ ను సృష్టించింది. దీంతో సందీప్, రామ్ చరణ్ కలయికలో త్వరలోనే సినిమా వస్తుందని, బహుశా అందుకే వీరిద్దరూ ఒకరినొకరు ఇప్పుడు ఫాలో అవుతున్నారని అంటూ ఎవరి వార్తలు వారు సృష్టిస్తున్నారు. అయితే వీరిద్దరి కలయికలో సినిమా వచ్చే అవకాశాలున్నాయని గతంలోనే వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు వీరిద్దరూ ఇలా ఇన్‌స్టాలో ఫాలో అవుతుండటం ఆ వార్తలకు ఆజ్యం పోస్తుంది. మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే! పలు సినిమాలతో చరణ్, సందీప్ బిజీ అయితే ఒకవేళ వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చడానికి చాలానే టైమ్ పడుతుంది. ప్రస్తుతం పెద్ది సినిమాతో బిజీగా ఉన్న గ్లోబల్ స్టార్ చరణ్, ఆ తర్వాత సుకుమార్ తో కలిసి సినిమా చేయనున్నారు. ఆ సినిమా పూర్తవడానికి బాగానే టైమ్ పడుతుంది. మరోవైపు సందీప్ కూడా ప్రభాస్ తో స్పిరిట్ చేయాలి, ఆ తర్వాత యానిమల్ పార్క్ చేయాల్సి ఉంది. ఈ రెండింటికీ సందీప్ కు కూడా టైమ్ పట్టనుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా సెట్ అయినా అది సెట్స్ పైకి వెళ్లడానికి మాత్రం ఇంకా టైముంది.

# టాప్ స్టార్స్.. టాలీవుడ్ లో ఫెయిల్యూర్స్..



అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది.

ఇండస్ట్రీకి ఎక్కువ శాతం మంది ఎంట్రీ ఇచ్చేదే సరైన గుర్తింపు కోసం. డబ్బులు వచ్చే పనులు ఎన్ని ఉన్నా కూడా ఇండస్ట్రీ వైపు ఆసక్తి చూపుతున్నారు అంటే ఖచ్చితంగా ఫేమ్ గురించి ఆలోచిస్తున్నారు అని ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అలానే యాక్టింగ్ మీద విపరీతమైన ప్యాషన్ తో కూడా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చే వాళ్ళు ఉన్నారు. అయితే వాళ్లలో కొంతమంది సక్సెస్ అవుతారు. ఇంకొంతమంది సక్సెస్ కోసం ట్రై చేస్తూనే ఉంటారు. కేవలం ఒక లాంగ్వేజ్ లోనే సినిమాలు చేయడం కాకుండా మిగతా లాంగ్వేజ్ లో కూడా రాణించిన హీరోయిన్లు ఉన్నారు.అలా తెలుగులో ' ఈ రోజుల్లో' సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఆనంది. ఆ తరువాత తమిళ్ సినిమాల్లోనే మంచి గుర్తింపు సాధించుకుంది. వెట్రి మారన్, మారి సెల్వరాజ్ వంటి దర్శకుల తో కూడా పనిచేసింది తెలుగు హీరోయిన్ ఆనంది. అలానే చాలామంది బాలీవుడ్ ఇండస్ట్రీలో పరిచయం అవుతూ తెలుగులో తమను తాము ప్రూవ్ చేసుకోవాలి అనే ఉద్దేశంతో తెలుగు సినిమాలు కూడా చేస్తారు.కానీ అన్నిసార్లు అది వర్కౌట్ కాదు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు బాలీవుడ్ లో కంగనా రనౌత్ కు ఏ రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. అయితే పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగులో కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా తెలుగులో అప్పుడు ఊహించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అందుకనే తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఎక్కువగా నిలబడలేకపోయారు కంగనా. ఇక ప్రస్తుతం మాత్రం ఏ లాంగ్వేజ్ లో సినిమా చేసినా అన్ని భాషలకి రీచ్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. మన శంకరవరప్రసాద్ గారు మెయిన్ హైలైట్ అదే! ఎన్నో అద్భుతమైన సినిమాలతో విపరీతమైన గుర్తింపు సాధించుకున్న బిపాసా బసు. జయంత్ సి దర్శకత్వంలో వచ్చిన టక్కరి దొంగ సినిమాలో మహేష్ బాబు సరసన కనిపించింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా ఊహించిన సక్సెస్ సాధించలేకపోయింది. మల్లీశ్వరి సినిమాలో వెంకటేష్ సరసన కత్రినా కైఫ్ నటించారు. బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా మంచి సక్సెస్ కూడా సాధించింది. కానీ ఆ తర్వాత తెలుగులో అల్లరి పిడుగు సినిమా చేసింది కానీ డిజాస్టర్ గా నిలిచింది. దీంతో ఆమె మళ్ళీ తెలుగులో సినిమాలు చేయలేదు కత్రినా. బాలీవుడ్ లో మంచి గుర్తింపు సాధించుకుంది స్నేహ ఉల్లాల్. తెలుగులో కరుణాకర్ దర్శకత్వంలో వచ్చిన ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఆ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద సక్సెస్ అయింది ఆ తర్వాత వచ్చిన సినిమాలేవి పెద్దగా ఆకట్టుకోలేదు. పెద్దితో చిన్నప్పటి కల నెరవేరింది బాలీవుడ్ లో గుర్తింపు తెచ్చుకొని తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ప్రస్తుతం సినిమాలు చేస్తుంది నిధి అగర్వాల్. ఇస్మార్ట్ శంకర్ సినిమా మినహాయిస్తే తెలుగులో ఈమెకు కూడా ఊహించిన రేంజ్ లో సక్సెస్ రాలేదు. ప్రస్తుతం రాజా సాబ్ సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా ఏ రేంజ్ లో సక్సెస్ అవుతుందో వేచి చూడాలి. సోనాక్షి సిన్హా గురించి ప్రత్యేకించి పరిచయాలు అవసరం లేదు. కాస్ట్యూమ్ డిజైనర్ గా కెరియర్ మొదలుపెట్టిన ఈమె దబాంగ్ సినిమాతో విపరీతమైన గుర్తింపు సాధించుకుంది. ఇదే సినిమాను తెలుగులో గబ్బర్ సింగ్ పేరుతో కూడా రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే సోనాక్షి జటాధర సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఈ సినిమా కంప్లీట్ డిజాస్టర్ గా మారిపోయింది. నవంబర్ 7న విడుదలైన ఈ సినిమా గురించి ఎక్కడా కూడా పాజిటివ్ టాక్ వినిపించడం లేదు. ఇక మళ్లీ తెలుగులో మరోసారి తను ప్రయత్నిస్తుందా, లేకపోతే వదిలేస్తుందా అనేది చూడాలి.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కే. విజయానంద్ కి పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్.



అనంతపురం, **కదిలించే వార్త డిసెంబర్ 06** :అనంతపురం జిల్లా పర్యటన నిమిత్తం శనివారం జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కే. విజయానంద్ కి పూల మొక్కను అందించి సాదర స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గౌరవ జస్టిస్ బి.ఎస్.భానుమతి ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ





అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 06 :** అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి గౌరవనీయులైన జస్టిస్ బి.ఎస్.భానుమతి ని స్థానిక ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందించి ఘన స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా జడ్జి ఈ. భీమారావు కలిశారు.

## పోలీసుశాఖకు మంచిపేరు తీసుకొచ్చేలా సమిష్టి విధులు నిర్వర్తిద్దాం... ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం

జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపు



అనంతపురం, క్రైమ్, **కదిలించే వార్త డిసెంబర్ 06 :** జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 63 వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం హోంగార్డుల సాయుధ ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించి హోంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు.

జిల్లా ఎస్పీ ప్రసంగం :

తొలినాళ్లలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హోంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటోంది. హోంగార్డులు పోలీసుశాఖలో అంతరాగేం. పోలీసులతో సమానంగా అన్ని రకాల సేవలు అందిస్తుండటం అభినందనీయం. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, డ్రైవర్ ,కంప్యూటర్ ఆపరేటింగ్... ఇలా చాలా రకాల విధుల్లో హోంగార్డుల పాత్ర కీలకం. పోలీసుశాఖ మంచి పని తీరుకు మీ తోడ్పాటు ఉండటం అభినందనీయం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హోంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టాం. మునుపెన్నడూ లేని విధంగా పోలీసులతో పాటు హోంగార్డుల పిల్లల చదువుల ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేశాము. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలి. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలి.

హోంగార్డుల గ్రీవేన్స్ స్వీకరణ :

హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేకించి హోంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. ఐ.డి కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత సమస్యలతో పాటు వృత్తిపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ ముందు విన్నవించారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా విని సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం హోంగార్డులకు స్పోర్ట్స్ మీట్ లో భాగంగా నిర్వహించిన 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ , లెమన్ స్పూన్ , బ్యాండ్ పార్టీ మ్యూజిక్ ప్లే , మ్యూజికల్ ఛేయిర్ విజేతలకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మెమొంటోలు ప్రదానం చేశారు

500 మంది హోంగార్డులకు టీషర్టులు పంపిణీ

వివిధ బందోబస్తులలో రోప్ పార్టీ, తదితర కీలక విధులు నిర్వర్తించే సమయంలో ఉపయోగపడే తెల్ల టీ షర్టులు 500 మంది హోంగార్డులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఆర్ ఎస్ ఐ లు హోంగార్డ్ ఇన్చార్జి జాఫర్, బాబ్జాన్ , మగ్బూల్, రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, శివ, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్స్ ప్రేమకు అర్థం అదే.. 'ఆంధ్రా కింగ్ తాలూకా'పై రామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

"ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూనే ఉన్నాను. ఈ సినిమా ఆ క్వశ్చన్‌కు ఆన్సర్ ఇస్తుందని నమ్ముతున్నాను.



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన అప్ కమింగ్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' ప్రమోషన్లలో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఈ సినిమా నవంబర్ 28న రిలీజ్‌కు రెడీ అవుతుండటంతో, రామ్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఈ క్రమంలో, రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు.. 'ఫ్యాన్స్' అనే కాన్సెప్ట్ గురించి రామ్ చాలా లోతుగా, ఇంట్రెస్టింగ్‌గా మాట్లాడాడు. ఇంటర్వ్యూలో యాంకర్.. "తెలుగు అభిమానులది పిచ్చి ప్రేమ. టీజర్‌లో మీరు రామ్‌లా కాకుండా, ఒక వీరాభిమానిలా కనిపించారు. ఆ పాత్రలోకి వెళ్లడానికి ఎలాంటి హోంవర్క్ చేశారు?" అని ప్రశ్నించారు. దీనికి రామ్ చాలా బ్యూటిఫుల్‌గా ఆన్సర్ ఇచ్చాడు. "ఇది రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి, కథ విన్నాక ఆ క్యారెక్టర్ కోసం హోంవర్క్ చేయడం. రెండోది, మన మైండ్‌లో ఎప్పటినుంచో నడుస్తున్న ఒక ఆలోచనకు.. ఆన్సర్ ఇచ్చేలా ఒక కథ దొరకడం. ఈ సినిమా రెండో రకం" అని రామ్ చెప్పాడు. హిట్ తో సెకెండ్ ఇన్నింగ్స్ సాధ్యమేనా? ఫ్యాన్స్ గురించి వివరిస్తూ.. "ఒక స్టార్‌కి, ఫ్యాన్‌కి మధ్య ఉండే ఆ బాండ్ బయటివాళ్లకు ఎప్పటికీ అర్థం కాదు. నాకు ఎప్పుడూ ఆ క్వశ్చన్ ఉండేది. అసలు ఏ సంబంధం లేని బంధం ఇది. వాళ్లను ఎప్పుడూ కలవలేదు, కానీ ఎప్పటినుంచో తెలిసిన ఫీలింగ్ ఉంటుంది. వాళ్ల కోసం మనం ఏం చేశాం? వాట్ ఇస్ దట్ బాండ్?" అని రామ్ అన్నాడు. "ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూనే ఉన్నాను. ఈ సినిమా ఆ క్వశ్చన్‌కు ఆన్సర్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఆ ఎమోషన్‌ను, ఆ రిలేషన్‌ను ఈ సినిమా చాలా బ్యూటిఫుల్‌గా చూపించబోతోంది" అని రామ్ తెలిపాడు. ఇంతకుముందు ఫ్యాన్ బేస్డ్ సినిమాలు వచ్చినా, అవి వేరేలా ఉన్నాయని అభిప్రాయపడ్డాడు. లేడి నిర్మాతకు అసభ్యకర క్లిప్ పంపిన నటుడు "ఇప్పటిదాకా ఫ్యాన్ గురించి వచ్చిన సినిమాల్లో.. ఆ రిలేషన్‌షిప్‌ను ఎవరూ సరిగ్గా ఎక్స్‌ప్లోర్ చేయలేదు. ఎక్కడో ఫ్యాన్‌ను విలన్‌గా చూపించారు, లేదంటే ఫ్రెండ్‌షిప్‌గా చూపించారు. కానీ, ఒక స్టార్‌కి, ఫ్యాన్‌కి మధ్య ఉండే ఆ 'ప్యూర్ రిలేషన్' గురించి ఎవరూ చెప్పలేదు. అది ప్రపంచంలోనే వన్ ఆఫ్ ది మోస్ట్ బ్యూటిఫుల్ రిలేషన్, కానీ చాలా మందికి అది అర్థం కాదు" అని రామ్ అన్నాడు. ఆ ప్రేమ గురించి ఇంకా చెప్తూ.. "అది ఒక 'అన్‌కండిషనల్ లవ్'. నేను అతని కోసం ఇది చేస్తున్నానని ఆ హీరోకి తెలియకపోయినా, నేను ఉన్నానన్న విషయం అతనికి తెలియకపోయినా.. ఫ్యాన్ ఆ హీరో కోసం ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. ఇంతకంటే గొప్ప ప్రేమ ఈ ప్రపంచంలో ఏముంటుంది? ఇంత బ్యూటిఫుల్ ఎమోషన్‌ను ఇప్పటిదాకా ఎందుకు ఎవరూ ఎక్స్‌ప్లోర్ చేయలేదా అని నాకు ఆశ్చర్యంగా అనిపించింది. ఈ కథ వినగానే, ఇదే మనం చెప్పాలనుకుంది అని వెంటనే కనెక్ట్ అయ్యాను" అని రామ్ ముగించాడు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710